# పట్టణంలో చైనా మాంజా పై ఆకస్మిక తనిఖీలు

- నిషేదిత చైనా మాంజా విక్ర యించినా జైలు తప్పదు
- రెండు రోజుల్లో వన్ టౌన్ పరి ధిలో నలుగురిపై, 4 కేసులు నమోదు
- శుక్రవారం కేసులో కూరగాయ ల శ్రీనివాస్ అరెస్ట్
- రూ 21,800/- విలువగల 32 చరకాల చైనా మాంజా స్వాధీ నం
- వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్

8లో




ఆదివారం 28-12-2025 | పేజీలు: 16



# అన్నీ సౌకర్యాలు సమకూరుస్తాం



- ఆదివాసి గిరిజనులకు జూపల్లి గుడ్ ఆఫర్
- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి వినూత్న ఆలోచన
- ఆదివాసీ గూడెం నుంచి మహా నగరం వైపు
- ఆదివాసీలకు హైదరాబాద్ విజ్ఞాన యాత్ర
- అక్కడి చారిత్రక కట్టడాలు, వా రసత్వ సంపద, ఆకాశహర్మ్యా లు, నగర జీవన విధానాన్ని చూపిస్తాం
- ఆదివాసీ గూడేల్లో పక్కా ఇళ్ల నుంచి పలక, బలపం దాకా..
- కుమ్మరికుంట ఆదివాసీలతో మంత్రి జూపల్లి ముచ్చట
- సాంస్కృతిక మార్పిడి ద్వారా గిరిజన గూడెల వికాసం
- మంత్రి జూపల్లి కృష్ణారావు





# సింగరేణి మనుగడపై కుట్రలకు తెరలేపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

- బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి సంస్థ నిర్వీర్యానికి శ్రీకారం
- మణుగూరు పీకే ఓసి 2 డీప్ ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి
- జెన్కో పేరుతో ప్రైవేటు సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి
- ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్

11లో

# మహా కాళేశ్వరున్ని దర్శించుకున్న యువ నేత, దుర్గం.ప్రవీణ్...

**చింతలమానేపల్లి:డిసెంబర్ 27,(ప్రజాజ్యోతి)ప్రతినిధి:** బీమ్ ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ (టి) యువనేత, దుర్గం ప్రవీణ్ మహా కాళేశ్వరున్ని దర్దించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, పంచభూతాలు కాలాన్ని నడిపే గొప్ప శక్తులు, మానవ సంకల్పం నిర్ణయించేది కేవలం మనిషి ఒక్కడే కాదు,అందులో ఈ తెలియని అతీత శక్తులు ప్రతి మనిషిని నడిపిస్తాయి, వాళ్ళ ద్వారానే జరిపిస్తాయి, ఇక్కడి అనుభూతులు తనని పేద వర్గాల వైపే ఉండాలని ,ఆ శివ సంకల్పం,కాలనాగుల దర్శనం సంకల్ప సిద్ధి ఈ మహా కాళేశ్వరున్ని ప్రసిద్ధ మఠం లో దర్శనం పొందానని,ఒక ప్రకటనలో పేర్కొన్నారు..

# సింగరేణి కార్మికుల అపరిష్కృత దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ కార్యాచరణ

- జెట్టి శంకర్రావు, సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు, ఐఎన్‌టీయూసీ
- సింగరేణి సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబు తో బేటీ
- పరిష్కారానికి హామీ ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు



**మంచిర్యాల, 27,డిసెంబర్, (ప్రజాజ్యోతి):**

సింగరేణి కార్మికుల అపరిష్కృత దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ కార్యాచరణ రూపొందించినట్లు , ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు తెలిపారు . సింగరేణి కార్మికుల అపరిష్కృత దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఐఎన్‌టీయూసీ చేపట్టిన కార్యాచరణలో భాగంగా, ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జనరల్ మరియు తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్

మిగతా 11లో

# అన్ని సౌకర్యాలు సమకూరుస్తాం



**ఉట్నూరు, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఆదివాసి గి రిజనులకు ఉమ్మడి జిల్లా ఇ న్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారా వు గుడ్ ఆఫర్ ఇచ్చారు. ఆది వాసీలను ఆధునిక ప్రపంచం తో మమేకం చేసేందుకు పర్యా టక, సాంస్కృతిక శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇం చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారా వు ఒక వినూత్న నిర్ణయం తీ సుకున్నారు. ప్రకృతి ఒడిలో ఉ న్న మినీ కాశ్మీర్ గా పిలిచే ఉ మ్మడి ఆదిలాబాద్ ను చూడ టానికి ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులు వస్తుంటా రు. కానీ, ఇక్కడే పుట్టి పెరిగిన అడవి బిడ్డలకు ఆధునిక ప్ర పంచం ఎలా ఉంటుందో తెలి యక పోవడం నన్ను కలచివే సింది. అందుకే, కుమ్మరికుంట గూడెం ఆదివాసీలను ప్రత్యేక బస్సుల్లో రాష్ట్ర రాజధాని హైద రాబాద్‌కు తీసుకువెళ్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అ న్నారు. నగరంలోని చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ఆకాశహర్మ్యాలు, మెట్రో రైళ్లు నగరవాసుల జీవన విధానాన్ని చూపిస్తాం" అని మంత్రి ప్రకటిం చారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచేలా హైదరాబాద్ లో వారికి క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి ఆటలను కూడా చూపిస్తామని చెప్పారు. మీరు కేవలం అడవికి పరిమి తం కాకూడదు, బయటి ప్రపం చాన్ని చూడాలి, జ్ఞానంతో మీ బతుకులను, మీ ప్రాంతాన్ని అ భివృద్ధి చేసుకోవాలి అని మం త్రి ఆకాంక్షించారు. ఈ పర్యట నకు అయ్యే రవాణా, భోజన, వసతి ఖర్చులన్నీ భరిస్తామని హామీ ఇచ్చారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం కుమ్మరికుంట ఆది వాసీ గూడెన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. నా గరికతకు ఆమడ దూరంలో, కొండ కోనల మధ్య బతుకు లీడుస్తున్న గిరిజనులతో ఆయ న నేరుగా ముచ్చటించి, వారి కష్టసుఖాలను అడిగి తెలుసు కున్నారు.దేశానికి స్వాతం త్ర్యం సిద్ధించి 78 వసంతాలు గడిచినా, నేటికీ ఆదివాసీ గూ డెల్లో దుర్భర పరిస్థితులు కొన సాగడం విచారకరమనిమంత్రి జూపల్లి కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసీల జీవ న ప్రమాణాలు ఇంకా మెరుగు పడకపోవడంపై అధికారులతో చర్చించి, జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇ చ్చారు.మీ పిల్లలను బడికి పంపి గొప్పగా చదివించాలి, అది వారి భవిష్యత్తును మారు స్తుంది. దాంతో పాటు, మీరు కూడా కనీసం సంతకం పెట్టడం నేర్చుకోవాలి. అక్షర జ్ఞానం ఉం టే అది మీకు మరింత భరోసా నిస్తుంది, అక్షరాస్యత సాధించి, జీవనప్రమాణాలను మెరుగు పరుచుకోవడమే కుమ్రం భీం, రాంజీ గోండు లాంటి మహానీ యులకు మనమిచ్చే అసలైన ఘన నివాళి అని వారిలో స్ఫూర్తిని నింపారు. చదువు కోవడానికి కావాల్సిన పలక, బలపం, ఇతర సౌకర్యాలు ఉ చితంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఆదివాసీలకు కూ డు, గూడు, విద్యా, వైద్యం వం టి ప్రాథమిక అవసరాల కల్పన కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించేలా చర్యలు తీసుకుం టాం" అని మంత్రి స్పష్టం చేశా రు. వృద్ధులకు దుప్పట్లు పంపి ణీ చేశారు.

## అయ్యప్ప శరణు ఘోషతో మారుమోగిన ఖానాపూర్‌మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం ఆధ్వర్యంలో అట్టహాసంగా అయ్యప్ప మహా పడిపూజ



**ఖానాపూర్ డిసెంబర్ 27( ప్రజా జ్యోతి):** హరిహర సుతుడు కలియుగ ఆరాధ్య దైవం అయ్యప్ప స్వామి మహా మండల పడిపూజ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా శనివారం అయ్యప్ప శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగింది చండి ఉపాసకులు శ్రీశ్రీశ్రీ ప్రదీప్ శర్మ భద్రాచలం గురుస్వామి చే అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించగా ఆలయ అర్చకులు నర్ర నితీష్ జగన్నాథుల విజయాచార్యులు స్వామివారికి నిత్య పూజలు అభిషేకనిత్య పూజలు అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు గణేష్ గురు స్వామి భద్రాచలం ఆర్కెస్ట్రా భజన బృందం అయ్యప్ప స్వామి భజనలతో అసాతం ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండలం తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన వందలాదిమంది అయ్యప్ప దీక్ష భక్తులతో పాటు వేలాదిమంది భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి తీంర్థప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు చండీ ఉపాసకులు భద్రాచలం కు చెందిన ప్రదీప్ శర్మ అయ్యప్ప తాంత్రిక పడిపూజ ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అడిదెల రాజన్న గౌరవాధ్యక్షులు కొత్తపల్లి సురేష్ కార్యదర్శి అశోక్ కుమార్ గురుస్వాములు కారింగుల కిషన్ పిసర రామచందర్ కౌటా సురేందర్ తుమ్మనపల్లి లక్ష్మణ్ శెట్టి శ్యాంసుందర్ వేల్పుల అశోక్ గోన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు





## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతను పాటించాలి హౌసింగ్ కార్పొరేషన్ పిడి రాజేశ్వర్

**లక్ష్మణ చాంద, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులలో నాణ్యతను పాటించాలని హౌసింగ్ కార్పొరేషన్ పిడి రాజేశ్వర్ అన్నారు. శనివారం రోజున లక్ష్మణ చాంద, కంజర్ గ్రామపంచాయతీని పర్యటించి మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల ఇంటి స్లాబ్ ఏరియా 800 స్క్వేర్ ఫీట్ కు మించరాదని తెలిపారు. అలాగే ఇంటి నిర్మాణం 600 స్క్వేర్ ఫీట్ కు దాటవద్దని ఇందిరమ్మ ఇళ్ల నిర్వాహకులతో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధా రాథోడ్, ఎంపీఓ నసీరుద్దీన్, గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, సర్పంచ్ మోహన్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీలు సుధాకర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నిర్మల్, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా సోన్ మండలం కడ్తాల్ గ్రామ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో మండల పూజను పురస్కరించుకుని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దంపతులు శనివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ గురుస్వామి నర్సారెడ్డి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. అయ్యప్ప స్వామికి 41 రోజుల మండల కాలం (వృశ్చిక మాసం నుండి ధనుర్మాసం వరకు) ముగింపు సందర్భంగా హరిహర పుత్రుడికి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. స్వాములతో కలిసి ఎమ్మెల్యే బిక్షలో పాల్గొన్నారు.



# గెలిచిన సర్పంచులు ప్రజా సమస్యలు గ్రామాల భివృద్ధికి కృషి చేయాలి

- గ్రామాల్లో త్రాగునీరు వీధిలైట్లు పారిశుభ్రతకే ప్రాధాన్యం ఇవ్వాలి
- ఓడిన వాళ్లను సైతం కలుపుకోవాలి, గ్రామ పెద్దలతో చర్చించాలి
- సర్పంచుల సన్మాన సభలో రాష్ట్ర, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఖానాపూర్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి ):** ఎన్నో ఆశలతో ప్రజలు గ్రామాలను అభివృద్ధి చేస్తారని ఆశించి మిమ్మల్ని సర్పంచులుగా గెలిపించారని గెలిచిన సర్పంచులందరూ గ్రామ ప్రజల వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామాల అభివృద్ధి అందించి రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ అధ్యక్షతన కొత్తగా గ్రామాలకు సర్పంచ్లుగా ఉపసర్పంచులుగా ఎన్నికైన వారితో ఆత్మీయ సమ్మేళనం సన్మాన కార్యక్రమాన్ని శనివారం ఖానాపూర్ లోని స్థానిక జెకె ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. నియోజకవర్గస్థాయి లోని ఖానాపూర్, కడెం పెంబి దస్రబాద్ ఉట్నూర్ ఇంద్రవెల్లి సిరికొండ జన్నారం సర్పంచుల స్థానాలు 196 ఉండగా 153 కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచులను ఉపసర్పంచ్ లను రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావు సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు గ్రామాల్లో ఓడిపోయిన వారందరితో సమన్వయం చేసుకుంటూ గ్రామాలను అభివృద్ధి చేయాలని అన్నారు. గ్రామాభివృద్ధియే రాష్ట్ర అభివృద్ధిని గ్రామాలను అభివృద్ధి చేస్తేనే తిరిగి మరల ప్రజలు మనల్ని ఆదరిస్తారని అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో అత్యధిక స్థానాలు గెలుపొందడం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జపటేల్ పనితీరుకు నిదర్శనమని అన్నారు. గెలిచిన సర్పంచులు ప్రతిరోజూ గ్రామాల్లో ప్రతి ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకోవాలని ముఖ్యంగా ప్రతి ఇంటింటికి త్రాగు నీరును అందజేయాలని సూచించారు. ప్రజలతో సంబంధాలు మెరుగుపరచుకొని గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేసి అందరితో చర్చించి అభివృద్ధి చేయాలని అన్నారు. సమస్యలు తెలుసుకునేటప్పుడు తప్పకుండా ప్రతి సర్పంచ్ డైరీలో రాసుకోవాలని సూచించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత 75 సంవత్సరాల్లో రాష్టంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 25 మంది ముఖ్యమంత్రిలు 65 వేల కోట్ల అప్పులు చేస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు పాలించిన కేసీఆర్ 1,లక్ష 50వెల కోట్లు అప్పులు చేశాడని ఆయన చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ అయినా రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను విస్మరించకుండా ఎంత కష్టమైనా అమలు పరుస్తున్నారని అన్నారు. పదేళ్ల కాలంలో నాటి ముఖ్యమంత్రి ప్రజలకు ఎన్నో ఆశలు చూపెట్టి ఏ ఒక్క పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం లోని ఇందిరమ్మ ఇల్లు అగ్గిపెట్టల్లా ఉన్నాయంటూ డబుల్ బెడ్ రూమ్లో నిర్మించి ఒక్కరికి కేటాయించలేదని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశంలోని పేదలకు తీరని నష్టం చేకూర్చుతుందని, గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం తెచ్చి దేశం లోని పేదలకు 100 రోజుల పని దినాలను కల్పిస్తే ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసే దిశలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి, జిల్లా లైబ్రరీ చైర్మన్ అర్జుమనాలి, పిసిసి రాష్ట్ర కార్యదర్శిలు వెంబడి రాజేశ్వర్, అవేస్, ఏఎంసీ చైర్మన్ పడిగల భూషణ్, ఆత్మ చైర్మన్ తోట సత్యం, జెడ్పి కోఆప్షన్ మాజీ సభ్యులు యూసుఫ్ అహ్మద్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ వర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులతో పాటు ముఖ్య నాయకులు ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, కాంగ్రెస్ పార్టీ రేణు ఆనందంతో సమావేశంలో పాల్గొన్నారు

# జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారికి వినతి పత్రం అందజేత

**నిర్మల్, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో పని చేస్తున్న ఏఎన్ఎమ్ లు గత సంవత్సరాలలో ప్రభుత్వం ఆదేశాల మేరకు లెప్రసీ సర్వేను సమర్థవంతంగా నిర్వహించారు. అయితే, 2021 నుండి 2024 సంవత్సరాల వరకు లెప్రసీ సర్వేకు సంబంధించిన డబ్బులు ఇప్పటివరకు విడుదల కాకుండా పెండింగ్లో ఉండడం అత్యంత అన్యాయమైన విషయం. ఇంతకాలంగా బకాయిలు చెల్లించకుండా మరలా లెప్రసీ సర్వే నిర్వహించమని ఒత్తిడి చేయడం వల్ల ఏఎన్ఎమ్ లు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున పెండింగ్ బకాయిలు విడుదల చేయకుండా ఇకపై ఏఎన్ఎమ్ లతో లెప్రసీ సర్వే నిర్వహించబోమని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాము. అదేవిధంగా క్రింది డిమాండ్లను కూడా తక్షణమే పరిష్కరించవలసిందిగా కోరుతున్నాము 2024 డిసెంబర్ 29న నిర్వహించిన రాత పరీక్ష ఫలితాలను వెంటనే విడుదల చేయాలి. ఎన్ సీ డి ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలి. సమాన పనికి సమాన వేతనం కల్పించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. ఉద్యోగ భద్రతకు హామీ ఇవ్వాలి. ఏఎన్ఎమ్ లందరినీ రెగ్యులర్ చేయాలి ఔట్సోర్సింగ్ పీఎఫ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలి. ఏజెన్సీ విధానాన్ని రద్దు చేయాలి. ఔట్సోర్సింగ్ ఏఎన్ఎమ్ లకు ఎంప్లాయ్ ఐడి ఇవ్వాలి. పై డిమాండ్లను ప్రభుత్వం మరియు మీ కార్యాలయం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్ర స్థాయిలో చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించవలసి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెనసురేష్, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజత,రాధా,పద్మ సుమలత. మౌనిక, శంకరవ్వ, భూదేవి, శారదా తదితరులు పాల్గొన్నారు






# మాజీ జెడ్పిటీసీ ఓస రాజేశ్వర్ ను పరామర్శించిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

**లక్ష్మణ చాంద, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో గల మాజీ జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా శనివారం రోజున మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి వారి నివాసంలోఆయనను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లోల సురేందర్ రెడ్డి, ఎర్ర రఘునందన్ రెడ్డి, రాజేందర్, పాకాల రామ్ చందర్, అర్జున్ రెడ్డి, సయ్యద్ సిరాజుద్దీన్, కల్లెడ భూమన్న తదితరులు ఉన్నారు.

# నూతన సర్పంచులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి మంత్రి జూపల్లి

**నూతన సర్పంచుల సన్మానంలో మంత్రి జూపల్లి**



**సారంగాపూర్, డిసెంబర్ 27,ప్రజా జ్యోతి:** నూతన సర్పంచులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ మద్దతుతో నూతనంగా ఎన్నికైన నూతన సర్పంచ్ లను మంత్రి జూపల్లి కృష్ణ రావ్ సన్మానించారు. ఈ కార్యక్రమం లో డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి మాజీ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ జిల్లా మాజీ జడ్పీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల్ కన్వీనర్ బొల్లోజీ నర్సయ్య మార్కెట్ చేర్మెన్ అబ్దుల్ ఆది, మాజీ డీసీఎంస్ చేర్మెన్ నారాయణ రెడ్డి మాజీ మార్కెట్ చేర్మెన్ దశరథ్ రాజేశ్వర్ పోతారెడ్డి నర్సరెడ్డి సామల వీరయ్య డీలర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులతో కలిసి కొండగట్టులో ప్రత్యేక పూజలు నిర్వహించిన చామనపల్లి సర్పంచ్

**లక్ష్మణ చాంద, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** లక్ష్మణ చాంద మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్ ఆధ్వర్యంలో శనివారం రోజున



150 మంది చామనపల్లి గ్రామస్తులను తమ సొంత ఖర్చుతో ప్రత్యేక వాహనాలలో వారిని తీసుకొని కొండగట్టుకు బయలుదేరారు. ఆయన గ్రామ సర్పంచ్ గా గెలిస్తే కొండగట్టుకు గ్రామస్తులను తీసుకొని వచ్చి ప్రత్యేక పూజలను స్వామివారి సన్నిధిలో నిర్వహిస్తానని మొక్కుకున్నానని తెలిపారు. కాబట్టి కొండగట్టు ఆంజ నేయస్వామి సన్నిధిలో ఉప సర్పంచ్ గంగారెడ్డి దంపతులతో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు.



## 29వ ఆలయ వార్షికోత్సవ గోడప్రతుల కరపత్రాల విడుదల

**ఖానాపూర్ డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి :** ఖానాపూర్ పట్టణంలో గత 25 సంవత్సరాల క్రితం నిర్వహించిన జంగల్ హనుమాన్ ప్రాంగణంలోని శ్రీ వీరాంజ నేయ శివ సాయి సమాజ్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయిబాబా వార్షికోత్సవ గోడప్రతులని కరపత్రాలను శనివారం విడుదల చేశారు అలా కమిటీ అధ్యక్షులు కొక్కుల ప్రదీప్ మాజీ మార్కెట్ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ మాజీ జెడ్పిటిసి రామనాయక్ బిసి రాజన్న మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ ఆకుల శ్రీనివాస్ రాజ గంగన్న మంత్ర రాజం సురేష్ పడాల రాజశేఖర్ ద్యావతి రాజేశ్వర్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు సందర్భంగా ఆలయ అర్చకులు రా మోజుల రామకృష్ణ శర్మ శశిధర్ శర్మ బాబాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కరపత్రం ఆవిష్కరించారు జనవరిలో జరగబోయే బాబా జాతరకు అందరు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని సందర్భంగా కోరారు

## మానవత్వం చాటుకున్న కలెక్టర్ రాజార్షి షా

**థలసేమియా బాలిక చికిత్సకు తనవంతు సాయం**



**ఇచ్చోడ, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ రాజార్షి షా మరో సారి తన మానవత్వం చాటు కున్నారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న బాలిక చికిత్సకు అవసరమైన ఆర్థిక సా యాన్ని తన సొంత ఖర్చుల నుంచి అందజేసి ఆ కుటుం బాన్ని ఆదుకున్నారు. ఇచ్చోడ మండలం ముక్రా (బి) గ్రామా నికి చెందిన మోహితె శివాంగి (10 సంవత్సరాలు) అనే చి న్నారి థల సేమియా వ్యాధితో చిన్న వయసులో బోన్ మరో సర్జరీ ఉన్నందున, (చాల అరు దుగా వచ్చే వ్యాధి) ప్రస్తుతం బెంగళూరులో చికిత్స పొందు తున్నారు. ఆ చిన్నారికి త్వర లో అత్యవసరంగా ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఈ విషయం, ఆపరేషన్‌కు అయ్యే ఖర్చుల గురించి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాజార్షి షా తక్షణ మే స్పందించారు. చిన్నారి చికిత్స నిమిత్తం తన సొంత నిధుల నుంచి రూ. 50,000/-(యా భై వేల రూపాయలు) ఆర్థిక సా యాన్ని అందించాలని నిర్ణ యించారు. శనివారం సాయం త్రం కలెక్టరేట్ లోని తన చాంబ ర్‌లో శివాంగి తాతయ్య, నాన మ్మలను కలెక్టర్ ఆహ్వానించా రు. వారిని పరామర్శించి, ఈ మొత్తాన్ని వారికి అందజేశారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సం దర్భంగా, జిల్లా కలెక్టర్ చూపిన ఔదార్యం పట్ల శివాంగి కుటుం బ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, క లెక్టరేట్ పర్యవేక్షకులు శైలజ, తదితరులు పాల్గొన్నారు.



# తార్కిక జ్ఞానానికి గణితమే సోపానం

**టీఎల్ఎం ద్వారా సులభంగా అర్థం చేసుకోవచ్చు**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**హస్నాపూర్ జడ్పీ బడిలో గణి త మేళా**

**ఆకట్టుకున్న విద్యార్థుల ఇంగ్లీష్ ముచ్చట్లు**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి):** గణితం విద్యార్థుల్లో తార్కిక శ క్తిని, ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పో షిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం ఉ ట్నూర్ మండలం హస్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ఏర్పాటు చేసిన గణిత బోధనాభ్యసన సామగ్రి (టి ఎ ల్ ఎం) మేళాకు ఆయన ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గణిత మేధావి శ్రీని వాస రామానుజన్ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం గణిత ఉపాధ్యాయుడు అజయ్, వి ద్యార్థులు సంయుక్తంగా తయా రు చేసిన గణిత నమూనాల ను కలెక్టర్ ఆసక్తిగా తిలకించా రు. ఈ సందర్భంగా విద్యార్థుల ను పలు ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాన్ని పరీక్షించా రు. విద్యార్థులు చెప్పిన సమా ధానాలతో కలెక్టర్ సంతృప్తి వ్య క్తం చేశారు. అనంతరం పాఠశా లలోని కిచెన్ గార్డెన్‌ను పరిశీ లించి, ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ, బోధనాభ్య సన సామగ్రి (టిఎల్ఎం) విని యోగం వల్ల క్లిష్టమైన గణిత సూత్రాలు కూడా సులభంగా, ఆసక్తికరంగా అర్థ మవుతాయ న్నారు. విద్యార్థులు గణితాన్ని భయం లేకుండా ఆచరణాత్మ కంగా నేర్చుకోవాలని సూచిం చారు. స్వచ్ఛ ఏవం హరిత వి ద్యాలయ రేటింగ్‌లో ఈ పాఠ శాల రాష్ట్ర స్థాయికి ఎంపిక



కా వడం గర్వకారణమని, ఉపా ధ్యాయ బృందాన్ని, విద్యార్థుల ను ఆయన ప్రత్యేకంగా అభి నందించారు. పాఠశాలకు అవ సరమైన తాగునీరు, గ్రంథాల యం, క్రీడా సామాగ్రి, గణిత ల్యాబ్, బెంచీలు వంటి మౌలిక వసతులను త్వరలోనే కల్పిస్తా మని అన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కలెక్టర్‌తో ఆంగ్లంలో సంభాషించడం ప్ర త్యేక ఆకర్షణగా నిలిచింది. మీ బాల్యం ఎలా గడిచింది? కలెక్ట ర్ కావాలనే లక్ష్యం ఎందుకు ఎంచుకున్నారు? విద్యా విధా నంలో ఎలాంటి మార్పులు అ వసరం? అంటూ విద్యార్థులు అడిగిన ఆసక్తికరమైన ప్రశ్నల కు కలెక్టర్ చిరునవ్వుతో సమా ధానాలిచ్చారు. విద్యార్థుల ఆ త్మవిశ్వాసాన్ని ఆయన మెచ్చు కున్నారు. ఈ కార్యక్రమంలో స ర్పంచ్ జాధవ్ విమలబాయి, ప్రధానోపాధ్యాయులు తిరుప తి, గణిత ఉపాధ్యాయులు అ జయ్, గ్రామస్తులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

# అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణ మనందరి భాధ్యత

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి):** అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణ మనందరి భాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అటవీ భూము ల సంరక్షణ, ఆక్రమణల నివారణ, వన్యప్రాణుల రక్షణ, అట వీ ప్రాంతంలో మంటల నియం త్రణ, వివిధ అంశాల పై విస్తృ తంగా చర్చించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ ప్రాం తాలలో ఆక్రమణల విస్తరణ ను పూర్తిగా నిరోధించాలని, ఆ క్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అటవీ ప్రాంతా ల్లో అర్హత లేని వారికి సాగు భూములకు రైతు బంధు, రేష న్ వంటి ప్రభుత్వ ప్రయోజనా లను రద్దు చేయాలన్నారు. అ టవీ నేరాల నియంత్రణ కోసం పోలీసు, అటవీ శాఖల అధికా రులు సంయుక్తంగా జాయింట్ రైడ్లు, కార్డన్ సెర్చ్‌లు నిర్వహించాలని అన్నారు. వన్యప్రాణు ల సమస్యలు, రహదారి భద్రతలో భాగంగా జిల్లాలోని రిజర్వ్ ఫారెస్ట్ గుండా వెళ్తున్న జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో వన్యప్రాణులు మరణిస్తున్నందున వాహ నాల వేగం తగ్గించేందుకు స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్, హె చ్చరిక బోర్డులు, సౌర బ్లింకర్లు ఏర్పాటు చేయాలని, రాత్రిపూ ట ట్రాఫిక్ నియంత్రణ అమలు చేయాలని అన్నారు. రిజిస్ట్రేష న్, నంబర్ ప్లేట్ లేని వాహనా ల పట్ల కఠినంగా వ్యవహరించాలని, అవసరమైతే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అడవి మంటలు నివా రణలో భాగంగా యువజన, స్వయం సహాయక సంఘాలు, గ్రామస్థాయిలో అవగాహన కా ర్యక్రమాలు నిర్వహించాలని అ న్నారు. అడవుల్లో మేకలు, గొ ర్రెల మేతను నిషేధించాలని వాటి కాపరులకు ప్రత్యామ్నా య మార్గాలు సూచించాలని, చెట్ల నరికివేతను గుర్తించి చ ర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, అదనపు ఎస్పీ సురేంద ర్ రావు, డిఆర్డీఓ రవీందర్, వి ద్యుత్ శాఖ ఎస్ఈ శేషారావు, ఏవో వర్ణ, అటవీ క్షేత్ర అధికారు లు గులాబీ సింగ్, గణేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నా రు.



# ఎమ్మెల్యే శంకర్ గారూ నీ డ్రా మాలు ఆపండి



**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థలు మునిసిపల్, ఎంపిటిసి జడ్పిటిసి,ఎన్నికల్లో బి ఆర్ ఎస్ సత్తా చాట నుంద ని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులపై ఆదిలాబాద్ ఎమ్మె ల్యే దృష్టి సారించడం మాని, డ్రామాలకు తెర తీయడం మా నుకోవాలని మాజీ మంత్రి జో గు రామన్న హెచ్చరించారు. శ నివారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రూరల్ మం డలానికి చెందిన తిప్పలో నూ తన సర్పంచ్ రాంబాయి, ఉప సర్పంచ్ మడావి బీమ్ రావ్, గ్రామస్తులతో కలిసి వచ్చి, మా జీ మంత్రి జోగు రామన్న నీ కలి శారు. వారిని శాలువాతో ఘ నంగా సత్కరించి అభినందన లు తెలిపారు. గ్రామ అభివృద్ధి లో తన వంతు పూర్తి సహకా రం ఉంటుందని తెలిపారు. అ నంతరం జోగు రామన్న మా ట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పా యల శంకర్ గ్రామాల



అభివృ ద్ధిని విస్మరిస్తున్నారని అన్నా రు. సర్పంచ్ అభ్యర్థులకు మో సపూరిత మాటలు చెప్పుతో డ్రామాలకు తెరలేపుతూ పార్టీ లో అభ్యర్థులను బిజెపి పా ర్టీలో చేర్చేల మోసపూరిత మా టలు చెప్పడం మానుకోవాల న్నారు. అలాగే ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేయడం తగ దని అన్నారు. హతిఘాట్ గ్రా మంలో గత ప్రభుత్వం మంజూ రు చేసిన రోడ్డు నేటికీ ప్రారం భించకపోవడం వారి అసమ ర్థతను నిలదీశారు. ఎన్నికల ముందు టవర్లు ఏర్పాటు చేసి న ఓట్లు వేయించుకొని కనీసం సిగ్నల్స్ కూడా రాకపోవడంపై దృష్టి ఎందుకు సారించలేక పో తున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో గంద్రత్ రమేష్, సే వ్వా జెగదిస్, కొమ్రా రాజు, పర మేశ్వర్ పాల్గొన్నా రు.

# పెండింగ్ లో లెప్రసీ డబ్బులు విడుదల చేయాలి

**అప్పుడే సర్వే నిర్వహిస్తాం సిఐటియు డిమాండ్**

**నిర్మల్, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు కలెక్టరేట్ ముందర ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం ఏవో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మెనసురేష్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు స్పష్టమైన హామీ డబ్బులు విడుదల అయ్యేవరకు లెప్రసీ సర్వే చేయమని చెప్పడం జరిగింది. నేటికీ ఆశాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం చెల్లించటం లేదు. రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఫిక్సిడ్ వేతనం నిర్ణయం చేయలేదు. పని భారం, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి చాలీచాలని పారితోషికాలతో ఆశాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18,000 లు నిర్ణయం చేసి ఆశాలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైన ఉంది. దీనికి భిన్నంగా ప్రభుత్వం అదనంగా చెల్లించే డబ్బులు కూడా ఎగ్గొట్టాలని చూడటం అన్యాయం. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలక్షన్ డ్యూటీ లు చేసిన ఆశాలకు అత్యధిక జిల్లాల్లో డబ్బులు ఇంకా చెల్లించలేదు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఫిక్సిడ్ వేతనం రూ.18వేలు నిర్ణయించాలని కోరుతున్నాము. కావున పై సమస్యలు పరిశీలించి ఈ క్రింది డిమాండ్స్ ను పరిష్కరించాలని కోరుతున్నాము. డిసెంబర్ లో చేసే లెప్రసి సర్వేకు అదనంగా డబ్బులు చెల్లించాలి. మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లో వున్న లెప్రసీ సర్వే డబ్బులు వెంటనే విడుదల చేయాలి. పెండింగ్లో వున్న పల్స్ పోలియో, స్థానిక ఎన్నికల ఎలక్షన్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలి. ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000 లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి. పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి. కేంద్రం పెంచిన పారితోషికాలను రాష్ట్ర ప్రభుత్వం యదావిధిగా అమలు చేయాలి. 2021 జూలై నుండి డిశంబర్ వరకు 6 నెలల పిఆర్ సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలి. ఏఎన్ఎం, జిఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి. వెయిటేజీ మార్కులు వెంటనే నిర్ణయించాలి. గత 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు, 2024 ఫిబ్రవరి 9న, 2025 సెప్టెంబర్ 1న, జూలై 30న డిశంబర్



10న రాష్ట్ర ఆరోగ్య శాఖ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి. డిశంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారం మరియు పండుగలకు సెలవులు నిర్ణయిస్తూ వెంటనే ఉ త్తర్వులు జారీ చేయాలి. డిశంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ఏఎన్సీ, పిఎన్సీ తదితర టార్గెట్స్ను రద్దు చేస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలి. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలి. 6 నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి. గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి. ఆశాలకు పూనమ్ క్లాత్తో కూడిన క్వాలిటీ యూనిఫామ్ మరియు ఎండాకాలంలో కాటన్ యూనిఫామ్ ఇవ్వాలి. ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి. ఇప్పటివరకు లేని ఆసుపత్రుల్లో వెంటనే ఆశాలకు రెస్ట్ రూం ఏర్పాటు చేయాలి. ఇప్పటికే కేటాయించిన ప్రాంతాల్లో ఇతరులకు ప్రవేశం ఉండకూడదని ఆదేశాలు జారీ చేయాలి. ఆశాలకు పని భారం తగ్గించాలి. పారితోషికం లేని పనులు చేయించకూడదు. ఆశాలకు రక్షణ కల్పించాలి. డ్యూటీలు వేసే సందర్భంగా వెహికల్తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయాలి. ఖఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి సుజాత జిల్లా కార్యదర్శి, పి.గంగామణి, జిల్లా ఉపాధ్యక్షులు విజయా,చంద్రకళ, సాయకర్ర ఇంద్రమాల సరిత, సుగుణ, నంద, రామలక్ష్మి, కోశాధికారి లక్ష్మి, జిల్లా నాయకులు అనసూర్య, మౌనికలి తదితరులు పాల్గొన్నారు



# మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా స్వామి

**బోథ్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులుగా ఓరుగంటి స్వామి జనరల్ సెక్రటరీగా దుర్వ విశ్వేశ్వర్ రావ్‌లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్ని కైన అధ్యక్షకార్యదర్శిలు మాట్లాడుతు సర్పంచ్ ల సమస్య ల పరిష్కారనికి కృషి చేస్తామని తెలుపడం జరిగింది

# ఆత్మీయ సమ్మేళనం

**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**




**నిర్మల్, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు నూతన సర్పంచులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ మద్దతుతో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు సభ్యులకు ఆత్మీయ సమ్మేళనం సన్మాన సభ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజలు నమ్మకంతో గెలిపించిన సర్పంచులు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయాలని సూచించారు. గ్రామ సభలను క్రమం తప్పకుండా నిర్వహించి, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. గ్రామ పంచాయతీలకు నిధుల కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పారదర్శకమైన పాలన ద్వారా పల్లెలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. మహాత్మా గాంధీ కన్న కలల గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో సర్పంచులు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూడటంలో సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, రాష్ట్ర మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమన్ అలీ, జిల్లా ఇన్చార్జులు రాంభూపాల్, అవేజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమా భీమ్ రెడ్డి, అబ్దుల్ ఆది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముడుపులు (పైసలు)ఇస్తేనే సోయా కొనుగోలు

**లేకుంటే వెనక్కి వెళ్లిపోండి**

**బేలా మార్కెట్ లో విచ్చలవిడి గా అవినీతి, అక్రమాలు**

**దిక్కుతోచని స్థితిలో రైతులు**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 27,( ప్రజా జ్యోతి):** ముడుపులు ముట్టజెప్పితేనే సోయలు కొనుగోలు చేస్తున్నా రు. లేకుంటే వెనక్కి వెళ్ళ మం టున్నారు. ఇది రైతుల ఆవేద న. ప్రభుత్వం ప్రాథమిక సహ కార సంఘాలు (పిఏసిఎస్) ల ద్వారా సోయాబీన్ కొనుగోలు ప్రారంభించింది. అయితే ఈ కొ నుగోళ్లలో అనేక అవినీతి అక్ర మాలు చోటు చేసుకుంటున్న ట్లు ఆరోపణలు వెల్లు వెల్లువె త్తుతున్నాయి. అధికారుల నిర్ల క్ష్యం, అసమర్థత వల్ల విచ్చల విడిగా మార్కెట్ లో అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటు న్నాయి. దిక్కుతోచని రైతులు ఆందోళనకు గురి అవుతున్నా రు. ఈ సారి అధిక వర్షాలతో రై తులు సరి అయిన దిగుబడి రాక తీవ్రంగా పంటలను నష్ట పోయారు. దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. బయట మార్కె ట్ లో పంటలకు గిట్టుబాటు ధ రలు లభించడం లేదు. అయి తే ప్రభుత్వం అనుబంధ సంస్థ లను రంగంలోకి దించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభు త్వ రంగ సంస్థలను రంగంలోకి దించి రైతుల నుంచి పంటల ను కొనుగోలు చేస్తుంది. గిట్ట బాటు ధరలు ప్రకటించి కొను గోలు చేస్తుంది. పత్తిని సీసీఐ ద్వారా, సోయాబీన్ , మొక్క జొన్నలను మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తోంది. అయి తే మార్క్ ఫెడ్ సంస్థ స్థానికం గా మొక్క జొన్నలు, సోయా బీ న్ కొనుగోలును స్థానిక వ్యవ సాయ ప్రాథమిక సహకార సం ఘాల (పిఏసిఎస్) లకు అప్ప గించింది. అయితే ఈ పి ఎ సి ఎస్ అధికారులు అనేక అవినీ తి అక్రమాలకు పాల్పడుతున్న ట్లు ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. డబ్బులు, ముడుపు లు ఇచ్చిన వారి ధాన్యాలను మాత్రమే కొనుగోలు చేస్తున్నార ని, లేకుంటే వెనక్కి పంపిస్తు న్నారని రైతులు ఆరోపిస్తున్నా రు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా బేల మండల కేంద్రంలో ఈ అవినీతి అక్రమాలు విచ్చల విడిగా జరుగుతున్నట్లు బహి రంగంగా ఆరోపణలు వెల్లు వె త్తుతున్నాయి. బేల మార్కెట్ యార్డులో పిఏసిఎస్ వారు ఓ రైతుతో అవినీతి అక్రమాల బే రం కుదురించగా ఓ ఆడియో రికార్డింగ్ సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతోంది.సోయాబీన్ 25 క్వింటాళ్లు కొనుగోలు చే యాలంటే కనీసం 15000 వే లు ఇస్తేనే కొనుగోలు చేస్తామ ని, ఆ రైతును పి ఎస్ సి ఎస్ అధికారులు బెదిరిస్తున్న ఘట న ఆడియో రికార్డింగ్ విచ్చల విడిగా సోషల్ మీడియాలో చె క్కర్లు కొడుతోంది. దీనిని విన్న ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోతు న్నారు. రైతు వద్ద భాజాప్త లం చం డిమాండ్ చేయడం ఆశ్చ ర్యానికి గురిచేస్తుంది. అంతే కాకుండా ఇక్కడ పిఏసిఎస్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై గతంలో జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదులు చేసిన ట్లు రైతులు తెలిపారు. అయిన ప్పటికీ వారిపై ఎలాంటి స్పంద న కనిపించకపోవడంతో రైతు లు ఆందోళనకు గురవుతున్నా రు. దిక్కుతోచని స్థితిలో రైతు లు వచ్చిన ధరకు విక్రయిస్తు న్నారు. మార్కెట్లో పిఏసిఎస్ అధికారులు డిమాండ్ చేసిన ముడుపులను చెల్లించలేని రై తులు బయట మార్కెట్ లో లభించిన ధరకే అతి తక్కువ ధరకు విక్రయించుకొని చేతులు దులుపుకుంటున్నారు. పి ఎ సి ఎస్ అధికారులు పాల్పడుతు న్న అవినీతి అక్రమాలపై ఉన్న తాధికారులు దృష్టి సారించక పోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుం ది. ఈ ఏడాది అధిక వర్షాల వ ల్ల రైతులు తీవ్రంగా పంటలను నష్టపోయారు. వచ్చిన దిగు బ డిని విక్రయించుకోవడానికి మా ర్కెట్ కు వెళ్లగా మార్కెట్ లో వ్యాపారులు తగిన గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదు. దీంతో ప్రభుత్వం కొనుగోలు చేసే కేం ద్రాలకు వెళ్లి విక్రయిస్తే అక్కడ అధికారులు ముడుపులను డి మాండ్ చేస్తున్నారు. రైతుల వ ద్ద ముడుపులను డిమాండ్ చేస్తున్న పిఏసిఎస్ అధికారు ల పై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు. సుమిత్ అనే పేద రైతు నుంచి 25 క్వింటాళ్ల సోయాబీన్ అమ్మకానికి ?15, 000 వేలు లంచం అడు గుతు న్నట్లు స్పష్టంగా వినిపిస్తోంది. ఇది రైతు లపై జరుగుతున్న తీ వ్రమైన అవినీతి దౌర్జన్యం అని పలువురు వ్యాఖ్యానిస్తున్నా రు. ఇలాంటి వ్యక్తులను ఉద్యో గాల్లో కొనసాగించకూడదని రై తులు కోరుతున్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతూ రై తులను వేధిస్తున్న పిఏసిఎస్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసు కోవాలని, అవినీతి అక్రమాల కు నిలయమైన బేల మార్కెట్ పై దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

# దశలవారీగా అభివృద్ధి కార్యక్ర మాలు

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**అదిలాబాద్ మండలం హత్తి గుట్ట సర్పంచ్ ఉప సర్పంచ్**

**వార్డ్ మెంబర్లు బీజేపీ లో చేరిక**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి):** మీరిచ్చిన అధికారంతో దశల వారీగా అభివృద్ధి కార్యక్రమా లు చేపడతానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బరో సా ఇచ్చారు. అదిలాబాద్ మం డలం హత్తిగుట్ట సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, బిజె పి లో చేరికల కార్యక్రమంలో ఆ యన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో గ్రా మానికి చెందిన పలువురు పా ర్టీ నాయకులు, యువకులు బీ జేపీ లో చేరారు. వారికి ఎమ్మె ల్యే ఖండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా ఇటీవల గెలిచిన సర్పంచ్,ఉప సర్పంచ్ లతో పాటు వార్డు మెంబర్లను ఎమ్మెల్యే శాలువా తో సన్మానించి, అభినందించా రు. అనంతరం ఎమ్మెల్యే మా ట్లాడుతూ క్షేత్రస్థాయిలో బీజేపీ మరింత బలోపేతం అవుతోం దన్నారు. రాజకీయాల్లో గెలు పోటములు సహజమని, స ర్పంచి ఎన్నికల్లో ఓడిన వారు అసంతృప్తి గురికావద్దన్నారు. తానే మూడుసార్లు ఎమ్మెల్యే గా ఓడినా, నాలుగోసారి గెలు పొందానని గుర్తు చేశారు. గ్రా మంలో అందరికీ ఒక్క ఇల్లు అందేలా తనవంతు కృషి చేస్తా నని, దానికోసం దశలవారీగా ఇండ్ల మంజూరుకు ప్రయత్నా లు చేపట్టడం జరుగుతోందన్నా రు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దయాకర్, రవి. కు మార్ పాటు పలువురు నా యకులు, గ్రామస్థులు తదిత రులు పాల్గొన్నారు.



# ' సన్ ' డే ప్రత్యేకత



**మామడ డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి):** ఆదివారం సూర్య భగవానుడిని ఆరాధించడం వలన కోరుకున్న కోరికలు తీరుతాయంట. అలాగే సూర్య భగవానుడి ఉపవాసం ఉండడం వలన మీ ఇంట్లో ఆనందాలు శాంతి కలుగుతాయి. పౌరాణిక గ్రంథాలలో సూర్యుడి ఆరాధన యొక్క ప్రత్యేకత వివరించారు. ప్రతిరోజూ ఉదయం ఒక రాగి పాత్రలో నీళ్ళు తీసుకొని ఎర్రటి పువ్వులు వేసి సూర్య భగవానుడి మంత్రాన్ని జపించాలి. ఇలా ఆరాధించడం ద్వారా ఆరోగ్యం, సంపదలు కలుగుతాయి. హిందూ పురాణాల ప్రకారం వారంలోని ప్రతి రోజుకూ ప్రత్యేకత ఉంటుంది. సాధారణంగా ఆదివారాన్ని పెద్దగా పట్టించుకోం. వారమంతా కష్టపడ్డాం కాబట్టి వీకెండ్ అంటూ సరదాగా గడపాలని కొందరు అనుకుంటూ ఉంటారు. కాని తెలుగులో ఆదివారం అంటే వారం మొదలయ్యే రోజు. బ్రిటీష్ వాళ్లు వచ్చిన తర్వాతే ఆదివారాన్ని వీకెండ్ చేశారు. మన సంప్రదాయ ప్రకారం వారం మొదలయ్యే రోజును భానువారం ఆదివారం అవుతుంది. ఆదివారం నాడు భానుడి సంచారం ఎక్కువగా ఉండే రోజు. సూర్యభగవానుడు ఆరోగ్య ప్రదాత అన్న సంగతి మర్చిపోకూడదు. శ్రీకృష్ణుడు కుమారుడు తన అనారోగ్యాన్ని ఆదివారం నాడు సూర్యభగవానుడికి పూజ చేసి పోగొట్టుకున్నాడని భాగవతం చెబుతోంది..సమస్త మానవాళికి వెలుగులు ప్రసరిస్తున్న దేవుడు.

## ఎంపీ జీ. నగేష్ ని కలిసిన మేం డపల్లి సర్పంచ్




**ఆదిలాబాద్ టౌన్, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి):** నూతనంగా ఎన్నికైన పెంబి మండలంలోని మేండపల్లి గ్రా మపంచాయతీ సర్పంచ్ బైరెడ్డి రాజేందర్, ఉప సర్పంచ్ రాజు లు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ను మ ర్యాద పూర్వకంగా కలిశారు. శని వారం ఆదిలాబాద్ లో పా ర్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపి ఆయన కి అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. రాజేందర్ తో పలువురు నాయకులు భీమ న్న, లక్ష్మయ్య, భీమేష్, చిన్న య్య, పెద్దులు గంగారెడ్డి, నగేష్ తదితరులు ఉన్నారు.

# దేవాపూర్ మాజీ ఎంపీటీసీ కు టుంబాన్ని పరామర్శించిన ఎం పీ నగేష్

**తలమడుగు, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి):** తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్ కీర్తిశేషులు గం ధం గంగమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలు సుకున్న ఎంపీ గోడం నగేష్ శని వారం మృతురాలి కుమారుడు గంధం తిరుపతి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యు లకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యు లు గోడం నగేష్ తో పాటు పరామర్శించిన వారి లో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెం బర్ తాటిపల్లి గంగాధర్ రావు, నాయకులు కనపర్తి చంద్ర కాం త్, సర్పంచ్ సంతోష్, మేకల శ్రీ రాములు, శ్రీనివాస్, నరేష్, చం ద్ర మోహన్, గణేష్, శ్రీనివాస్, పలువురు నాయకులు, కార్య కర్తలు తదితరులు ఉన్నారు.



# నేడే హనుమాన్ శోభాయాత్ర




**మామడ డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి) :** హనుమాన్ దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం పొన్కల్ లో శ్రీ వీర హనుమాన్ విజే శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఇందుకు గ్రామంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వామివారిని పూల మాలలతో, కాషాయ జెండాలతో అలంకరించి స్వామివారిని ఘనంగా మంగళ హారతులలో స్వాగతం పలుకుతూ మహిళలు గ్రామంలో గల శివ ఆలయం పక్కన ఉన్న హనుమాన్ మందిరంలో పూజలు చేశాక, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుంచి ప్రారంభమయ్యే శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర గ్రామంలో గల ప్రధాన వీధుల గుండా సాగి అంగడి బజార్లో ముగుస్తుందని నిర్వాకులు గురు స్వామి గంగన్న తెలిపారు. హిందువులందరూ యాత్రలో పాల్గొనాలని కోరారు. భక్తి భావంతో ర్యాలీ నిర్వహించాలని సూచించారు.

# ఎం.పీ జీ.నగేష్ ని కలిసిన బు గ్గరాం ఉప సర్పంచ్



**నేరడి గొండ, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన గ్రామపంచా యతీ సర్పంచ్ ఎన్నికల్లో విజ యం సాధించిన నేరేడిగొండ మండలంలోని బుగ్గారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ జల పతి, నాయకుడు ధనరాజ్ లు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్య లు గోడం నగేష్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు ఎంపీ వారి ని అభినందిస్తూ శాలువాతో స త్కరించారు.

# బిజెపిలో చేరిన బిఆర్ఎస్ గు డిహత్నూర్ మండలం నాయ కులు కార్యకర్తలు

**గుడి హత్నూర్, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి):** గుడిహత్నూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన బి. ఆ ర్.ఎస్ పార్టీకి సంబంధించిన పలువురు నాయకులు, కార్య కర్తలు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానం దం వారికి వాటి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆ హ్వానించారు.



# నూతన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి




**తలమడుగు, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి):** నూతనంగా గెలుపొందిన స ర్పంచులు, ఉప సర్పంచులు గ్రామాల అభివృద్ధికి పట్టుదల తో కృషి చేయాలని రాజకీయా లకతీతంగా అభివృద్ధే ధ్యేయం గా ముందుకు సాగాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలు పు నిచ్చారు. తలమడుగు మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు గెలు పొందిన సందర్భంగా మండ లంలోని బరంపూర్ గ్రామంలో నిర్వహించిన సన్మాన సభ కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఒక పండుగలా మొదలైన నూతన సర్పంచుల సన్మాన సభ పట్ల బరంపూర్ గ్రామం మెరిసి పోయింది. అట్ట హాసంగా మొదలైన సన్మాన కా ర్యక్రమంలో ముందుగా 69 సం వత్సరాల తర్వాత జరిగిన బ రంపూర్ సర్పంచ్ ఎన్నికల్లో గె లుపొందిన బీఆర్ఎస్ అభ్యర్థి మెస్రందేవు రావుని, ఉపసర్పం చ్ రంజిత్ రెడ్డిని గ్రామపంచా యతీలో సన్మానించి సర్పంచ్ సీటులో కూర్చోబెట్టి అభినం దించారు. అనంతరం మండ లంలోని తలమడుగు - ఎలు గుచంటి, సుంకిడి - నర్సమ్మ ప్రకాష్, ఖోడాద్ - ఎముల ప్రి యాంక లక్ష్మారెడ్డి, కుచులపూ ర్ - మోడెపు వెంకన్న, చర్లపల్లి - ఆత్రం అంజనీబాయి అశోక్, లక్ష్మీపూర్ - తొడసం రాధమ నోహర్, అర్లి - నారులక్ష్మీ,ఉమ్రి - మెస్రం సావిత్రబాయి మనో హర్, పల్సి(బి) - నైతంలక్ష్మణ్, పల్సి(బి) తాండ - జాదవ్ ఆర్తి ప్రభు, నందిగామ - మెస్రం భీం రావ్, డోర్లి - గోడం పూజారవి, దేవాపూర్ - పోరండ్ల సంతోష్ లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్ సన్మానించి అభినందిం చారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ మాట్లాడు తూ మండలంలోని గ్రామాల ను అభివృద్ధి చేసే బాధ్యత తీ సుకుంటానని, ఎలాంటి సమ స్యలు ఉన్నా తెలియ జేయాల న్నారు. 69 సంవత్సరాల త ర్వాత బరంపూర్ గ్రామంలో బీ ఆర్ఎస్ అభ్యర్థి గెలిచారు అం టే గ్రామాల్లో ప్రజలు కేసీఆర్ ని కోరుకుంటున్నారని అర్థమని అన్నారు. గిరిజన గ్రామాలను అభివృద్ధి చేసింది కేసీఆర్ బీ ఆర్ ఎస్ ప్రభుత్వమని ప్రజల కు తెలుసన్నారు. రాష్ట్రం రాక ముందు మండలంలో తాగు నీ టి కష్టాలు ఉండేవని, రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యా క భగీరథుడుగా మిషన్ భగీర థ పేరు పెట్టి నీరు అందించా ర న్నారు. కేసీఆర్ ఏంచేశారు అ ని అడిగే వారు భాగ్య నగరం వెళ్లినా, బరంపూర్ వెళ్లినా కని పిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, మా జీ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాది బీజేపీ నే, బీజేపీ మద్దతు తో గెలిచాను, బీజేపీ లోనే ఉంటాను

**మర్యాద పూర్వకంగా కలవా డానికి వెళ్తే కండువా వేశారు**

**భూతాయి సర్పంచ్ గుర్నూల్ పూజ జేజే రావు**



**బజార్ హత్నూర్, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి):** బీజేపీ పార్టీ మద్దతుతో గెలిచా ను, బీజేపీ పార్టీ లోనే ఉంటా నని బజార్ హత్నూర్ మండ లం భూతాయి సర్పంచ్ గుర్ను లే పూజ స్పష్టం చేశారు. శని వారం ఆదిలాబాద్ పార్లిమెంట్ సభ్యులు గోడం నగేష్ ని కలసి ఎంపీ ని శాలువాతో సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ సర్పంచ్, ఉప స ర్పంచ్, వార్డు సభ్యులను శాలు వాలతో ఘణంగా సన్మానించి అభినందించారు. అనంతరం భూతాయి సర్పంచ్ మాట్లాడు తూ తాను గౌరవ ప్రదమైన ప్ర జాప్రతినిధులను కలవడానికి వెళ్ళినపుడు సన్మానం పేరుతో కండువా కప్పారని, నేను మా కుటుంబం మునుపటి నుంచి బీజేపీ విధేయత కలిగిన వాళ్ళ మని, ఇంకా బీజేపీ లోనే ఉం టానని అన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావు, నా నం రమణ, ఉప సర్పంచ్ ప వార్ సూర్యకాంత్ , నాయకు లు ముండే మారుతి, దినేశ్, దత్తా, హనుమంత్ రావు, బా లాజీ, విట్టల్, పవార్ భీమ్ రా వు, సాయి మాయ మీట్కారే, యశ్వంత్ ముండే, ఈశ్వర్, రాజు, కేదార్ కృష్ణ, వార్డ్ మెం బర్లు ముండే దత్తా, యాదవ్ దుమారే, కిషన్ ఆర్కే, వందన మెట్కర్, శ్రీపతి కుల్బర్జ్ తది తరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో నేడు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**మంచిర్యాల, 27,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో నేడు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు .మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండల,గ్రామ, పురపాలక అధ్యక్షులకు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అను బంధ సంఘాల నాయకులకు, మహిళా నాయకు రాళ్లకు, కార్యకర్తలు నేడు (ఆదివారం ) అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ పంచాయతీ కేంద్రాలలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయల్లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కోరుతు న్నామన్నారు. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించి వికసిత్ భారత్- జీ రామ్ జీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న కుట్రలను దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రజలకు తెలియజేయాలని ఏఐసీసీ పిలుపు మేరకు, టీపీసీసీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జిల్లా,నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ విగ్రహాల వద్ద మహాత్మ గాంధీ చిత్రపటాలతో నిరసన కార్యక్రమాలను చయాలని కోరారు

# పట్టణంలో చైనా మాంజా పై ఆకస్మిక తనిఖీలు

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 27, (ప్రజా జ్యోతి):** శుక్రవారం, శనివారం పట్టణం లోని చైనా మాంజ అమ్ముతు న్న దుకాణాలపై ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యం లో ఆకస్మిక తనిఖీలు చేపట్టా రు. పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయిం చిన, వినియోగించిన వారి ప ట్ల కఠినంగా వ్యవ హరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకో బడతాయని వన్ టౌన్ ఇన్స్పె క్టర్ బి సునీల్ కుమార్ తెలిపా రు. సంక్రాతి పండుగ సమీపి స్తున్న వేళ యువత గాలి పటా లను ఎగుర వేసేందుకు సిద్ధ మవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువ త వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈదారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపో వడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుందని, ఎవ రైనా చైనా మాంజా విక్రయించి న, వినియోగించిన ఏడేళ్ల వర కు జైలు శిక్ష పడే అవకాశం ఉంది, ఇది చట్ట విరుద్ధమని, ఈ చైనా మాంజా నియంత్రణ కై ప్రతిరోజు ప్రత్యేక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగానే వన్ టౌన్ పో లీస్ స్టేషన్ పరిధిలోని శుక్రవా ఏరం అశోక్ రోడ్డు ప్రాంతంలో తనిఖీల నిర్వహించగా,శ్రీ లక్ష్మీ షాప్ వద్ద కూరగాయల శ్రీని వాస్(అరెస్టు) వద్ద 15,800 విలువ గల 18 చైనా మాంజా చేరకాలను,బుర్రెవర్ వంశీకృష్ణ (33) %ం/శీ% స్వామి, వద్ద రూ 1200 విలువగల 8 చైనా మా ంజాలను. గుండవేని శ్రీకాంత్ వద్ద ఎనిమిది వందల విలువ చేసే ఒక చైనా మాంజాను స్వా ధీనం చేసుకొని, శనివారం జరిగిన తనిఖీలలో జాదే రాజు నాగోరావు, గాంధీ చౌక్‌లో గల మిలాన్ జనరల్ స్టోర్ నందు నాలుగు వేలు విలువ చేసి 5 చైనా మాంజ చేరకాల ను అమ్ము తుండగా పట్టు కోవడం జరిగిందని తెలిపారు నలుగురిపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో 4 కే సులను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పా ల్పడితే తక్షణమే డైల్‌హం డ్రెడ్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఎస్సై నాగనాథ్ సిబ్బంది పాల్గొన్నారు.



# మంచిర్యాల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**మంచిర్యాల, 27,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** మంచిర్యాల నియోజకవర్గం లో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి .మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల నియోజకవర్గాన్ని చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని తిలక్ నగర్ నుంచి తాజా మాజీ కౌన్సిలర్ మజీద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రేగుంట వెంకటేష్ తో పాటు దాదాపు 150 మంది యువకులతో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పుదారి తిరుపతి , నాయకులు, మహిళా నాయకురాళ్ళు , యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సంబంధిత పూర్తి వివరాలు నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలి

**నస్పూర్,డిసెంబర్ 27 ప్రజా జ్యోతి:** జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలలో సాంకేతిక వైద్య నిపుణులు, సిబ్బంది, స్కానింగ్ చేసిన వివరాలను నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా అడ్వైజరీ కమిటీ చైర్ పర్సన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో లింగ నిర్ధారణ పరీక్షలు, పిసిపి ఎంటి యాక్టివ్ పై ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అరుణశ్రీ, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో పి సి పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం 53 స్కాన్ కేంద్రాలు పని చేస్తున్నాయని, ఇందులో 4 ప్రభుత్వ పరంగా, 49 ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలు స్త్రీ వైద్య నిపుణులు, రేడియాలిస్టులు, సూపర్ స్పెషలిస్టులు ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో స్కానింగ్ పరికరము నిర్వహిస్తున్న వైద్యుల వివరములు నమోదు అయి ఉండాలని, అదే విధంగా ప్రతి కేంద్రంలో లింగ నిర్ధారణ పైన తీసుకుంటున్న చర్యల వివరాలపై ఫ్లెక్సీ, పోస్టర్ల ద్వారా అవగాహన కలిగించాలని తెలిపారు. లింగ నిర్ధారణ చేయబడదు, చెప్పబడదు, అడిగిన వారికి, చెప్పిన వారికి యాక్ట్ ప్రకారంగా చర్యలు చేపట్టబడును అని వివరాలను ప్రదర్శించాలని, స్కానింగ్ కేంద్రంలో గర్భవతులకు కుర్చీలు, త్రాగునీటి సౌకర్యము కల్పించాలని, వైద్యుల వివరాలు, రుసుముల వివరాలు గోడ పై అతికించాలని తెలిపారు. గర్భవతుల స్కానింగ్ పూర్తి వివరాలను ఫార్మ్ ఆఫ్ లో నమోదు చేయాలని, స్కానింగ్ చేసుకుంటున్న గర్భవతి




సంతకం తీసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు గర్భవతులకు, తల్లులకు, ఇంటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. కమిటీ సభ్యులు అడిగిన ప్రకారంగా మండలాల వారిగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, గోడ ప్రతులు, కరపత్రాలు, స్థానిక ఛానల్ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. బర్త్ రూట్ ఆసుపత్రికి సంబంధించిన స్కానింగ్ మెషిన్ ను అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. పిసిపి ఎంటి పోర్టల్ లో వచ్చిన వివరాలను తెలియజేసి తగు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో గర్భవతులకు చేసే స్కానింగ్ మాత్రమే కాకుండా సూపర్ స్పెషాలిటీ వైద్యులు చేస్తున్న వారి స్కానింగ్ వివరములు కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హీల్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఎన్.జి.ఓ. డా. చుంచు రాజ్ కిరణ్, గైనకాలజిస్ట్ డా. నలుమాసు శ్రీదేవి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గైనకాలజిస్టు పెడియాట్రిషన్లు, ఫిజీషియన్లు, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓలు వెంకటేశ్వర్లు, దిశా సమన్వయకర్త రమేష్, సుమన్, సీనియర్ అసిస్టెంట్ హారిక, డిపిహెచ్ఎన్ పద్మ, వసుమతి మార్గా, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ డబ్బులు చెల్లించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టిన ఆశా వర్కర్లు

- ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన సీఐటీయు నాయకులు

**మంచిర్యాల, 27,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** ఆశా వర్కర్స్ యూనియన్ ( సీఐటీయు ) ఆధ్వర్యంలో శనివారం ఆశా యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పెండింగ్ లో ఉన్న లెప్రసీ, ఎండిఏ డబ్బులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేసి కలెక్టర్ కు వినతిపత్రం ఇచారు .ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఆశా వర్కర్లు సమ్మె, పోరాటాలు చేసిన ఫలితంగా ప్రతి ఆశాకు నెలకు 18 వేలు ఫిక్స్ డ్ వేతనం ఇస్తామన్నారని, ఇన్సూరెన్స్ 50 లక్షలు, మట్టి ఖర్చులకు 50 వేలు, ఏఎన్ని, పిఎన్ని టార్గెట్స్ రద్దు చేస్తామని హామీలు ఇచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ ఒక సంవత్సరం గడిచిన హామిలు అమలు చేయలేదన్నారు . అదే విదంగా లెప్రసీ, ఎండిఏ సర్వేలు చేసిన ప్రభుత్వం మాత్రం డబ్బులు చెల్లించడం లేదని అన్నారు . యూనియన్ ( సీఐటీయు) జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క ఆశా మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారితోషకం పేరుతో ఆశాలతో వెట్టి చాకిరీ చేయించుకుంటుందన్నారు .కనీస వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీకి గురిచేస్తుందని, ఆశాల పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు సరైంది కాదని, పోరాటం చేస్తున్న ఆశాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలని, సమస్యలను పరిష్కరించాలని లేకుంటే రాబోయే రోజుల్లో ఆందోళన పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో శోభ ఆశా యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, విజయలక్ష్మి నాగుబాయ్ పద్మ ఆశా యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు మరియు ఎస్. వెంకటస్వామి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, గోమాస ప్రకాష్, చల్లూరి దేవదాస్ సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు .




# వాంకిడి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా చూనార్కర్ సతీష్

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి:** వాంకిడి మండల సర్పంచ్‌ల సంఘం నూతన అధ్యక్షుడిగా చూనార్కర్ సతీష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఆదివాసీ సంఘం సర్పంచ్‌ల అధ్యక్షుడిగా కొట్నాక జంగు ఎన్నిక య్యారు. ఈ ఎన్నికలు మండల కేంద్రంలో నిర్వహించగా, మండలంలోని పలువురు సర్పంచ్‌లు హాజరై తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ, సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ముఖ్యంగా ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేస్తామని కొట్నాక జంగు పేర్కొన్నారు. సర్పంచ్‌ల ఐక్యతతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, అందరి సహకారంతో సంఘాన్ని బలోపేతం చేస్తామని చూనార్కర్ సతీష్ తెలిపారు. నూతన అధ్యక్షుల ఎన్నికపై సర్పంచ్‌లు హర్షం వ్యక్తం చేస్తూ, వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# మెరుగైన నివారణాత్మక పోలీసింగ్, అధిక నిఘా చర్యలు

**అలాగే వివిధ శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా సాధ్యమైంది**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



మంచిర్యాల, 27,డిసెంబర్, (ప్రజాజ్యోతి): మెరుగైన నివారణాత్మక పోలీసింగ్, అధిక నిఘా చర్యలు, అలాగే వివిధ శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా సాధ్యమైందని 2025 సంవత్సరంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆర్థిక లాభం కోసం చేసిన హత్యలు, దోపిడీలు, పగలు రాత్రి సమయాలలో గృహాలలో జరిగే దొంగతనాలు, కల్పబ్యే హెూమిసిడే, అల్లర్లు, అత్యాచారం, మోసం, మరియు హత్యాయత్నం వంటి ప్రధాన నేరాలు 2024 తో పోల్చితే తగ్గాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో వార్షిక పత్రిక సమావేశం" కార్యక్రమాన్ని శనివారం నిర్వహించి పూర్తి వివరాలను తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ,. 2024 తో పోల్చుకొంటే 2025 లో ఆస్తి నష్టం యొక్క రికవరీ శాతం 22 శాతం పెరిగిందని, సమర్థ వంతమైన ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా వ్యవస్థ, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, పటిష్టమైన నిఘా, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ వల్ల సాధ్యమైంది నూతన సంవత్సరంలో నేర నియంత్రణ, ప్రజా భద్రత, మహిళల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల పై ప్రత్యేక దృష్టి. గంజాయి, మత్తు పదార్థాల రహిత కమీషనరేట్ నిర్మాణానికి కృషి జరిగిందన్నారు .పోలీసుల పనితీరుపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం మరింత పెరిగిందని సీపీ తెలిపారు . ఈ 2025 సంవత్సరంలో, రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో లాభం కోసం హత్యలు, దోపిడీలు, ఇళ్లలో దొంగతనాలు, హత్యకు సమానమైన నేరాలు (కల్పబుల్ హెూమిసైడ్), అల్లర్లు, అత్యాచారాలు, మోసాలు, హత్యాయత్నాలు వంటి ప్రధాన నేరాలు 2024 సంవత్సరంతో పోలిస్తే గణనీయంగా తగ్గుముఖం పట్టాయని, ఇది సమర్థవంతమైన ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా వ్యవస్థ, శాఖల మధ్య మెరుగైన సమన్వయం ఫలితమని సీపీ అన్నారు. అపహరణలు, తీవ్రమైన గాయాల కేసులు, సాధారణ దొంగతనాలు వంటి కొన్ని నేరాల్లో స్వల్ప పెరుగుదల నమోదై నప్పటికీ, నిరంతర పర్యవేక్షణ, సిసి కేమరాల ఏర్పాటు ,పోలీసుల పెట్రోలింగ్, ఆకస్మిక వాహనాల తనిఖీలు ,కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు, విజిబుల్ పెంపొందించడం, ప్రజలతో సమన్వయం, అవగహన కార్యక్రమాల ద్వారా నేరాల గుర్తింపు, విచారణ, స్పందన మరింత బలోపేతం అయ్యాయన్నారు . దీని వల్ల ప్రజా భద్రత, పోలీసులపై ప్రజల విశ్వాసం మరింత పెరిగిందని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఆస్తి నష్టం తగ్గించడంలో, దొంగిలించిన ఆస్తులను తిరిగి పొందడంలో మంచి పురోగతి సాధించారు. గత ఏడాదితో పోలిస్తే ప్రజలకు జరిగిన ఆస్తి నష్టం స్పష్టంగా తగ్గింది, అలాగే రికవరీల శాతం పెరిగింది. ఇళ్లలో దొంగతనాలు, ఆస్తి సంబంధిత నేరాల్లో నిందితులను త్వరగా గుర్తించడం, వారిపై నిరంతరం వారి కదలికలు, జైలు నుండి విడుదల కావడం తో వారిపై నిఘా ఉంచడం ఫాలోఅప్ చేయడం వల్ల ప్రజలకు నష్టం తగ్గిందన్నారు. దీని వల్ల పోలీసుల పనితీరుపై ప్రజల్లో నమ్మకం మరింత పెరిగిందని, ఇది పోలీసుల సమర్థమైన దర్యాప్తు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, పటిష్టమైన నిఘా, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ వల్ల సాధ్యమైందని తెలిపారు. నూతన సంవత్సరంలో శాంతి భద్రతలు భంగం కలగకుండా, ప్రజలు నిర్భయంగా జీవించే వాతావరణాన్ని కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పట్రోలింగ్‌ను మరింత పెంచి, నేర నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ, షీ-టీమ్స్, హెల్ప్ డెస్క్‌లను మరింత బలోపేతం చేసి, మహిళలు, యువతులు ఎలాంటి భయం లేకుండా బయటకు వెళ్లే పరిస్థితిని కల్పిస్తామని తెలిపారు. మహిళలపై వేధింపులు, అసభ్య ప్రవర్తనకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల విలువైన ప్రాణాలు కోల్పోకుండా ప్రజలు స్వచ్ఛందంగా నియమాలను పాటించాలని కోరారు. అదేవిధంగా సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, డిజిటల్ అరాచకాలను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తతే ప్రధాన రక్షణ అని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ సి ఎన్నికలు-2025 సందర్భంగా రామగుండము కమీషనరేట్ పరిదిలో సిజ్ చేసిన వాటి వివరాలు తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయితీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ గ్రామ పంచాయతి, మేజర్ క్రైమ్ స్ డిటెక్షన్ ,ఈ-చలాన్ కేసుల వివరాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ ,రోడ్డు ప్రమాదాల వివరాలు,గంబ్లింగ్ ,లిక్కర్ ఇల్లీగల్ ట్రాన్స్‌పోర్టేషన్, ఇసుక మాఫియల కూడా తెలిపారు.

# డైలీవేజీ వర్కర్ రాజు కుటుంబానికి అండగా సీఐటీయూ

ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 27 ప్రజా జ్యోతి: ఆసిఫాబాద్ మండలం రౌటసంకెపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న డైలీవేజీ వర్కర్ వాగ్దారే రాజు విధి నిర్వహణలో జరిగిన ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఆదివారం 14వ తేదీన పిల్లలకు బజ్జీలు తయారు చేస్తున్న సమయంలో నూనె చిట్లి తీవ్రంగా గాయపడిన రాజు, ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనపై సీఐటీయూ జిల్లా సహాయక కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి ఆవేదన వ్యక్తం చేస్తూ, చరవాణి ద్వారా డిటిడిఓను సంప్రదించి రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. దీనికి స్పందించిన డిటిడిఓ, రాజు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాజు కుటుంబానికి ఉద్యోగం, డబుల్ బెడ్రూమ్ ఇల్లు, ఆర్థిక సాయం అందించాలని సీఐటీయూ నేతలు డిమాండ్ చేశారు. అనంతరం రాజు భార్య శోభతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు అరిగెల కోటయ్య పాల్గొని కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు





# రామగుండం పోలీసుల ముందు సీనియర్ మావోయిస్టు నాయకుల లొంగుబాటు

**రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా**

మంచిర్యాల, 27,డిసెంబర్, (ప్రజాజ్యోతి): రామగుండం పోలీసుల ముందు సీనియర్ మావోయిస్టు నాయకుల లొంగుబాటు వివరాలను శనివారం నిర్వహించిన రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసుల వార్షిక నివేదిక-2025 సందర్భంగా తెలిపారు . 15.07.2025న, నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన ఇద్దరు సీనియర్ నాయకులు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ ఎదుట, కమిషనరేట్ కార్యాలయంలో లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టు నాయకులు ఆత్రం లచ్చన్న (ఎస్ సి ఎం) , చౌదరి అంకుభాయి అలియాస్ అనితక్క (డి సి ఎం). వీరు సుమారు నాలుగు దశాబ్దాల పాటు మావోయిస్టు కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వము , పోలీస్ శాఖ అందిస్తున్న పునరావాస ప్రయోజనాలు, సంక్షేమ పథకాలు గురించి తెలుసుకున్న అనంతరం, తమ కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుత జీవనం గడపాలని నిర్ణయించుకొని లొంగిపోయారని సి పి తెలిపారు .అదిలాబాద్, కరీంనగర్ పరిసర జిల్లాల్లోని అండర్‌గ్రౌండ్ మావోయిస్టులు ఆయుధాలు వదిలి, తమ గ్రామాలకు తిరిగి వచ్చి, సమాజ ప్రధాన ప్రవాహంలో చేరాలని రామగుండం కమిషనరేట్ పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసిందని, లొంగిపోయే ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం కింద అన్ని ప్రయోజనాలు అందజేయబడతాయి, తద్వారా వారు స్వతంత్ర జీవితం గడపగలుగుతారన్నారు . మావోయిజం అనేది కాలం చెల్లిన, ప్రజలు తిరస్కరించిన హింసాత్మక సిద్ధాంతమని కమిషనరేట్ పోలీసులు మరోసారి స్పష్టం చేశారు. ప్రజల మద్దతు గణనీయంగా తగ్గిపోయిందని, ముఖ్యంగా యువత మావోయిస్టు కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారని, మావోయిస్టు పార్టీలోకి కొత్తగా చేరేవారి సంఖ్య బాగా తగ్గినట్లు తెలిపారు. అలాగే, మాస్ , ఫ్రంటల్ సంస్థల ముసుగులో కొందరు వ్యక్తులు శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# పేదలకు,ప్రయాణికులకు అన్నం ప్యాకెట్లు వాటర్ బాటిల్ల పంపిణీ



మంచిర్యాల, 27,డిసెంబర్, (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఖ్వాజా గరిబాన్ నవాజ్ లో శనివారం 814వ ఉర్స్ ఉత్సవాల సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్ వద్ద తాజ్ నూర్ వెల్ఫేర్ సొసైటీ మోమిన్ పుర ముస్లిం యూత్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం పేదలకు,ప్రయాణికులకు అన్నం ప్యాకెట్లు వాటర్ బాటిల్లు అందించారు .ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, రాజస్థాన్ రాష్ట్రం లో ప్రసిద్ధి గాంచిన హజరత్ ఖ్వాజా మోయినుద్దీన్ రహమతుల్లా హి తల అలై అజ్మీర్ షరీఫ్ 814వ ఉర్స్ ఉత్సవాల సందర్భంగా ఈ సేవ కార్యక్రమంను నిర్వహించడం జరిగిందని, తమ సొసైటీ ఆధ్వర్యంలో అనేక ఇలాంటి సేవా కార్యక్రమం చేశామని , కుల మతాలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని చేయడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కలీంఖాన్, ప్రధాన కార్యదర్శ ఎండి సోహెల్ ఖాన్,తాజ్ బాబా, ఖ్వాజా మియా, రియాజ్, 18వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జీ ఆది సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252ను వెంటనే సవరించాలి

**మంచిర్యాల లో జీవో 252 వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల ఆందోళన**



**మంచిర్యాల, 27,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252ను వెంటనే సవరించాలని జర్నలిస్ట్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు . ఐక్య జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో శని వారం కలెక్టరేట్ ముందు ప్లా కార్డులతో జర్నలిస్టులు ఆందోళన, నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ యూనియన్ల నాయకులు మాట్లాడుతూ, అక్రిడేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలని అన్నారు .గత ప్రభుత్వ హయాంలో 23 వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు . గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేదని, ఇప్పుడు అది రద్దు చేసి, స్టేట్, జిల్లా, మండల స్థాయిలలో మాత్రమే కార్డులివ్వాలని నిర్ణయించడం మరి దారుణమని, గతంలో జనరల్, స్పోర్ట్స్, కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటా ఉండేదని,, ప్రస్తుతం ఆ కోటాను రద్దుచేసి, ఫ్రీలాన్స్ కోటాలో, అదీ కార్టూనిస్టులకే పరిమితం చేశారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని యూనియన్ల నాయకులు కోరారు. రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని, ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50 వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారని, కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పొందుపరచడం సరికాదని, కేబుల్ చానల్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారని, ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులు ఇచ్చేవారని తెలిపారు . ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హెూదా ఉండదని, కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు, లెటర్ హెడ్స్ పై 'అక్రెడిటేటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని అనడం కూడా సరికాదని తెలిపారు . ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని, " మూలిగే నక్క మీద తాటి కాయ" అనే సామెత ప్రకారం చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా కేవలం మన తెలంగాణా రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ ను కలసి వినతిపత్రం ఇచ్చారు .ఈ ఆదోలన కార్యక్రమంలో టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఉమేశ్, కో కన్వీనర్లు చెట్ల రమేష్, సిద్ధార్థ, కుమార్, రేణుకుంట్ల శ్రీనివాస్ నాయకులు అంబిలపు శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజు పటేల్, ప్రధాన కార్యదర్శి కల్వల అరుణ్ కుమార్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ ముత్యం వెంకట స్వామి, వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్, కానవేని ఓదెలు, డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ (వర్కింగ్) రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తంగళ్ళపల్లి అరుణ్ కుమార్, ప్రింట్, మీడియా ,ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా కు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పీడీఎస్యూ రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయాలి: జగజంపుల తిరుపతి

**ఆసిఫాబాద్, టౌన్ డిసెంబర్ 27 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లాలో జనవరి 5, 6, 7 తేదీల్లో నిర్వహించనున్న పీడీఎస్యూ రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయాలని పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొమురంభీం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్యూ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను పీడీఎస్యూ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం జగజంపుల తిరుపతి మాట్లాడుతూ, పీడీఎస్యూ జార్జిరెడ్డి, జెసిఎస్ ప్రసాద్ స్ఫూర్తితో గత 50 ఏళ్లుగా విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ అనేక హక్కులను సాధించి పెట్టిందన్నారు. శాస్త్రీయ విద్య, విద్యలో సమానత్వమే లక్ష్యంగా ఉద్యమాలు సాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణల పేరిట విద్యార్థి వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయని విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానం, యూజీసీ ముసాయిదాల ద్వారా ఉన్నత విద్యను పెట్టుబడిదారులకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. పాఠ్యపుస్తకాల నుంచి చరిత్ర, సామాజిక శాస్త్ర అంశాలను తొలగించడం దురదృష్టకరమన్నారు. విద్యారంగంలో జరుగుతున్న మార్పులను అర్థం చేసుకుంటూ భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలను రూపొందించేందుకు ఈ రాష్ట్ర మహాసభలు ఉపయోగపడతాయని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఐఈ కార్యక్రమంలో పీడీఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అయ్యుబ్ ఖాన్, మండల ఉపాధ్యక్షులు ఎం. మల్లేష్, నాయకులు జంగు, రాజు, రవి, రత్నాకర్, నాగమణి, కీర్తి, సరస్వతి, అక్షయ, కీర్తన, మంకుబై, సంగీత, అనిత తదితరులు పాల్గొన్నారు.





# జన్ కళ్యాణ్ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**బీఎస్పీ స్టేట్ కో%-%ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం**

**మంచిర్యాల, 27,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో జన్ కళ్యాణ్ దివస్ సందర్భంగా చేపట్టిన విరాళాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ స్టేట్ కో%-%ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం పిలుపునిచ్చారు. మంచిర్యాల పట్టణంలోని నీలకంఠేశ్వర హాస్పిటల్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జన్ కళ్యాణ్ దివస్ రివ్యూ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షన ఈ సమావేశం జరిగింది . ఈ సందర్భంగా బహుజన పితామహుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అందరు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, భారత రాజ్యాంగ పరిరక్షణకు, బహుజనుల ఆత్మగౌరవం, రాజకీయ అధికార సాధనకు, బహుజన ఉద్యమ బలోపేతానికి, సామాజిక ప్రజాస్వామ్య సాధన కోసం బహుజన్ సమాజ్ పార్టీకి విరాళాలు అందించాలని ఆయన కోరారు. బహుజన సమాజ రక్షణ కోసం సాగే ఈ ఉద్యమానికి బహుజనులే అధిక సంఖ్యలో ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్%-%మంచిర్యాల జిల్లాలకు చెందిన 5 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పార్టీ నాయకులు పాల్గొన్నారు. జనవరి 2 వరకు మూడు లక్షల వరకు విరాళాలుగా సేకరించాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ కాదసి రవీందర్, జిల్లా ఇంచార్జ్‌లు నాగుల కిరణ్ బాబు, దాగం శ్రీనివాస్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు తుకారాం, జిల్లా ఉపాధ్యక్షులు ముదస్సిర్, మాదిపెల్లి రాములు, బొల్లి నరేష్, కృష్ణచైతన్య, పెరుగు రవీందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముళ్లపొదల తొలగింపుతో రహదారికి మెరుగులు

**విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు**

**గ్రామ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం: సర్పంచ్**

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 27 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మండలంలోని అంక్సాపూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గ్రామ సర్పంచ్ టేకం గంగారం ఆధ్వర్యంలో పలు ముఖ్యమైన పనులు చేపట్టారు. గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా విస్తరించి ఉన్న ముళ్లపొదలను తొలగింపజేయడంతో పాటు, గుంతల మయంగా మారిన రోడ్డును మట్టి వేసి పూడ్చివేశారు. ఈ పనుల వల్ల వాహనదారులు, పాదచారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోయాయని గ్రామస్తులు తెలిపారు. అలాగే గ్రామంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగిస్తున్న చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగిలే పరిస్థితి ఉండటంతో, ప్రమాదాలను నివారించే దిశగా సదరు కొమ్మలను తొలగింపజేశారు. దీంతో వర్షాకాలంలో జరిగే విద్యుత్ అంతరాయాలు, ప్రమాదాల ముప్పు తగ్గుతుందని స్థానికులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ టేకం గంగారం మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, తాగునీరు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన అన్నారు. గ్రామాభివృద్ధికి సర్పంచ్ తీసుకుంటున్న చర్యలపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామంలో సురక్షితమైన వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషిస్తుందని వారు అభిప్రాయపడ్డారు.



# సింగరేణి కార్మికుల అపరిష్కృత దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ కార్యాచరణ

అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ నేతృత్వంలో కేంద్ర నాయకులు, 11 ఏరియాల బ్రాంచ్ ఉపాధ్యక్షులు శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ను అయన చాంబర్లో కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను మంత్రికి సుదీర్ఘంగా వివరించారు. దీనికి స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు , వారం రోజులలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ల సమక్షంలో ప్రత్యేక సమావేశంను ఏర్పాటు చేసి, సింగరేణి కార్మికుల అపరిష్కృత దీర్ఘకాలిక సమస్యలను చర్చించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వం తరపున తీవ్రంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ తరపున మంత్రి శ్రీధర్ బాబుకు తెలిపిన సింగరేణి లోని ప్రధాన డిమాండ్లను జెట్టి శంకర్రావు వివరించారు .మణుగూరు డీప్ మోస్ట్ ఎక్స్‌టెన్షన్ ఓపెన్‌కాస్ట్, కోయగూడెం తదితర తెలంగాణ ప్రాంత బొగ్గు గనుల ప్రాజెక్టులను సింగరేణికి బేషరతుగా కేటాయించాలని, సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి పథకంతో పాటు 25 లక్షల వడ్డీలేని రుణాన్ని వెంటనే అమలు చేయాలని, అలవెన్స్‌లపై కట్టిన ఇన్‌కం టాక్స్‌ను కార్మికులకు తిరిగి చెల్లించాలని ,సింగరేణి అధికారులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్‌పీని వెంటనే చెల్లించాలని, మారు పేర్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని, ప్రతి నెల కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించి 95% మెడికల్ ఇన్వాల్యుయేషన్ చేయాలని కోరారు . అదేవిధంగా 31,జూలై ,2025 వ తేదీ మెడికల్ బోర్డు బాధితులకు మళ్లీ మెడికల్ బోర్డును నిర్వహించి న్యాయం చేయాలని, మూడు రీజియన్లలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్‌లో వెంటనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసి వైద్య సౌకర్యాలను మెరుగుపరచాలని, కొత్త గనుల ఏర్పాటుతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కార్మికుల డ్రెస్ కోడ్ విధానంలో నగదు చెల్లింపు విధానాన్ని అమలు చేయాలని, కార్మిక సంఘాలతో స్ట్రక్చరల్ మరియు జేఏసీ సమావేశాలను నిర్ణీత కాల వ్యవధిలో నిర్వహించాలని, మైనింగ్, టెక్నికల్, ఈపీ ఆపరేటర్లు, ఎస్‌డిఎల్ ఆపరేటర్లు, మెడికల్ డిపార్ట్‌మెంట్ మరియు ఇతర విభాగాల ఉద్యోగుల ప్రమోషన్ పాలసీని పునఃపరిశీలించి న్యాయం చేయాలన్నారు . సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 35 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు చెల్లించి, వారికి విద్య, వైద్యం, గృహ సౌకర్యాలు కల్పించాలని కోరామని తెలిపారు . ఈ ముఖ్యమైన సమస్యలతో పాటు, సింగరేణి భవిష్యత్తు పరిరక్షణ , అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, సింగరేణి చైర్మన్ మరియు డైరెక్టర్లతో పూర్తిస్థాయిలో చర్చించి సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. కార్మికుల న్యాయమైన హక్కులు సాధించేందుకు కార్మికుల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టేందుకు ఐఎన్‌టీయూసీ సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా జెట్టి శంకర్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర ,స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు .

## ప్రజా ఉద్యమాల అగ్రగామి సిపిఐ – వంద 100 ఏళ్ల ఎర్రజెండా పోరాటానికి ఘన నివాళి

**వాంకిడి,డిసెంబర్ 27( ప్రజా జ్యోతి):** జేయమైనది కమ్యూనిజం%ౌ% అజరమరమైంది సోషలిజందవాంకిడి మండల కేంద్రంలోని బంబార గ్రామంలో 100 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బోయిరే ప్రకాష్ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో ఏర్పడిన మొట్టమొదటి రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని తెలిపారు.1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సీపీఐ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూ,ఎన్నో సమరాలు, త్యాగాలు చేసిందన్నారు.అమరవీరుల అరుణ రక్తపు ధార సాక్షిగా ఎరుపెక్కిన ఎర్రజెండా నాటి నుంచి నేటి వరకు శతాబ్ద కాలంగా రెపరేపలాడుతూనే ఉందని అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో విప్లవకారులు,దేశభక్తులు కలిసి కాన్పూర్‌లో సమావేశమై దేశ స్వాతంత్ర్యం, కమ్యూనిజం స్థాపన లక్ష్యంగా సిపిఐ ఏర్పాటు సభ నిర్వహించారని, అదే సీపీఐ ఆవిర్భావ దినమని గుర్తు చేశారు.ప్రజా సమస్యలపై పాలకులపై పోరాటాలు నిర్వహించి అగ్రభాగాన నిలిచిన పార్టీ సీపీఐ అని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి,దొరల బురుజువులను కదిలించిన పార్టీ సీపీఐ అని తెలిపారు.రజాకార్లతో పోరాడి గెలిచిందని,వెట్టి బతుకులను ఎదిరించి, “శిస్తు కట్టబోము” నినాదంతో ఉద్యమాలు సాగించి, నైజాం పాలనకు ఎదురు నిలిచిందన్నారు. “దున్నేవాడికి భూమి” నినాదంతో లక్షలాది ఎకరాల భూమిని భూమిలేని పేదలకు పంపిణీ చేసిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టులు అశేష త్యాగాలు చేశారని,పీడిత ప్రజల కోసం ఎనాలేని పోరాట చరిత్ర సీపీఐదని కొనియాడారు.బ్యాంకుల జాతీయీకరణ,ప్రభుత్వ సంస్థల ఏర్పాటు వంటి అంశాల్లో సీపీఐ కీలక పాత్ర పోషించిందన్నారు.నేడు సిపిఐ 100వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కొదురుపాక మహేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పిప్పిరి వెంకటేష్,సిపిఐ నాయకులు జాడి ప్రకాష్, మెంగ్రే తిరుపతి, బుసి గణేష్, మొహర్లే శంకర్, కామాంకర్ గణపతి తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణి మనుగడపై కుట్రలకు తెరలేపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**మంచిర్యాల, 27,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ రంగ సంస్థ గా 136 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి మనుగడ పై టి ఎస్ రాష్ట్ర ప్రభుత్వం కుట్రలకు తెరలేపుతుందని బిఎంఎస్ అనుబంధ ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ ఆరోపించారు. బి ఎం ఎస్ కార్యాలయం లొ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ బాటలోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణి సంస్థను నిర్వీర్యం చేయడానికి శ్రీకారం చుట్టిందని ఆరోపించారు. జన్కో పేరుతో ప్రైవేట్ సంస్థలకు మణుగూరు పీకే ఓసీ 2 డీప్ ఎక్స్టెన్షన్ బొగ్గు గనులను అప్పగించే నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థను బలహీన పరిచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరిత నిర్ణయాలు తీసుకుంటోందని దీని పై సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోందన్నారు. మణుగూరు ఏరియాలోని పీకే ఓసి%–%2 డీప్ సైడ్ (ఎక్స్టెన్షన్) బొగ్గు బ్లాక్ విషయంలో, సింగరేణిని పక్కన, పెట్టి జెన్కోను ముందుపెట్టి ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం సింగరేణి మనుగడపైనే జరుగనున్న ప్రత్యక్ష దాడిగా బీఎంఎస్ అభివర్ణిస్తోందన్నారు. గతంలో తాడిచెర్ల బొగ్గు బ్లాక్‌ను జన్కో పేరుతో ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించడం వల్ల సింగరేణికి వేలకోట్లు రూపాయలు ఆర్థిక నష్టం వాటిల్లిన విషయం కార్మికులకు తెలిసిందేనని గుర్తు చేశారు. అదే విధానాన్ని ఇప్పుడు మణుగూరులో పీకే ఓసి 2 డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ కోల్డ్ బ్లాక్ పై కూడా అమలు చేయాలనే ప్రయత్నించడం ద్వారా కార్మికుల ఉపాధిని కార్మికుల సంస్థ భవిష్యత్తును రాష్ట్ర ప్రజల ఆస్తిని తాకట్టు పెట్టడమేనని బి ఏం ఎస్ స్పష్టం చేస్తుందన్నారు . మూడు నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్వయంగా నిర్వహించిన ప్రెస్ మీట్లో సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలంలో పాల్గొనకపోతే సంస్థ మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే, గత ప్రభుత్వం కావాలని సింగరేణిని వేలం పాటల నుంచి దూరం పెట్టిందని విమర్శిస్తూ, సింగరేణికి వేలంపాటల్లో పాల్గొనే అనుమతి ఇస్తామని స్పష్టంగా ప్రకటించారని తెలిపారు .అదే సమయంలో, గుర్తింపు సంఘం ఎఐటియుసి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ, సీఎంఓయ్ అధికారుల సంఘం, సింగరేణి యాజమాన్యం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కూడా,వేలంపాట ద్వారానే బొగ్గు గనులు సాధిస్తే సింగరేణి లాభసాటిగా కొనసాగుతుందని తేల్చి చెప్పిన విషయాన్ని తెలిపారు. ఇంతటి స్పష్టమైన ప్రకటనలు, అభిప్రాయాలు ఉన్నప్పటికీ, ఇప్పుడు మళ్లీ సింగరేణిని పక్కన పెట్టి జెన్కో ద్వారా ప్రైవేటు సంస్థలకు బొగ్గు బ్లాక్ అప్పగించాలనే నిర్ణయం తీసుకోవడం ద్వంద్వ వైఖరికి పరాకాష్ట కాదా? అని బీఎంఎస్ ప్రశ్నిస్తోందన్నారు. సింగరేణి పరిరక్షణ పేరుతో ఎఐటియుసి, ఐఎన్‌టీయూసీ సంఘాలు ఇప్పుడు “ఐక్య పోరాటాలు అంటూ కొత్త నాటకాలకు తెరలేపడం హాస్యాస్పదం కాదా అని ప్రశ్నించారు.



## తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గం మారుతి ఆధ్వర్యంలో కాగజ్ నగర్ లో భారీ చేరికలు



**కాగజ్నగర్: డిసెంబర్ 27, సిర్పూర్ (టి)నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ రక్షణ సమితి న్యూ డెమొక్రటిక్ జిల్లా అధ్యక్షులు దుర్గం మారుతి ఆధ్వర్యంలో భారీ చేరికలు ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిఆర్ఎస్ (డి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథి గా పాల్గొన్న తరుణంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి పార్టీలో చేరిన యువకులకు మహిళలకు కండువలు కప్పి ఆహ్వానించారు. అట్టి సందర్భంలో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ కాగజ్నగర్ పట్టణంలో తమ పార్టీలో భారీ చేరికలు జరిగాయని పార్టీలు చేరిన మహిళలకు యువకులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ఈ చేరికలు చాలా ఆనందంగా సంతోషంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నా రని అన్నారు. పార్టీలో అందరూ కష్టపడి పని చేయాలని, పార్టీలో కష్టపడి పనిచేస్తే మంచి భవిష్య త్తు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అదే విధంగా టిఆర్ఎస్ ( డి ) పార్టీలో పని చేసే వారికి పెద్దపీట వేస్తామని, పార్టీలో నిరంతరం కష్టపడే వారికి ఉన్నత పదవులు ఇస్తామని అన్నారు.అలాగే మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో టిఆర్ఎస్ (డి) పార్టీ ని తిరుగులేని శక్తిగామారుస్తామని అన్నారు. జనవరి నెల నుండి టిఆర్ఎస్ (డి)పార్టీలో 33 జిల్లాల నుండి భారీ చేరికలు జరుగుతున్నాయని రాబోయే ఎన్నికలలో టిఆర్ఎస్ (డి) పార్టీ ప్రత్యామ్నాయ పార్టీగా అవతరించబోతుందని,అన్నారు అధికారంలోకి రావడమే లక్ష్యంగా సామాజిక తెలంగాణ, బహుజన వాదంతో పనిచేస్తుందని తోడేటి శంకర్ గౌడ్ తెలియజేశారు. ఇప్పటికైన తెలంగాణ ప్రజలకు ఇచ్చినటు వంటి ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు లేని పక్షంలో పార్టీ పరంగా పెద్ద ఎత్తున ఆందోళ నాలు ముమ్మరం చేస్తామని అలాగే స్థానిక హుస్నాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న ప్రజా సమస్యలపై పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, లతో పాటు సిర్పూర్ నియోజక వర్గ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఫ్లాష్...ఫ్లాష్....న్యూస్...

**సింగరేణి ఉద్యోగులకు ఆన్ డ్యూటీ గా పరిగణించడానికి యాజమాన్యం అంగీకారం**

**మంచిర్యాల, 27,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించిన సింగరేణి ఉద్యోగులకు ఆన్ డ్యూటీ గా పరిగణించడానికి యాజమాన్యం అంగీకరించిందని సమాచారం . గుర్తింపు సంఘం అధ్యక్షులు సీతారామయ్య యాజమాన్యం తో చర్చలు జరపడం తో ఈ సమస్య పరిష్కారం అయినట్లు ఏఐటియుసి నాయకులు తెలిపారు. గత పదుల ఎల్లలుగా సింగరేణి ఉద్యోగుల ఎన్నికల విధులను ఆన్ డ్యూటీ (ఓ.డి) గా పరిగణించాలని ఎన్నికలు జరిగిన ప్రతి సారి ఈ అంశం తెరమీదికి ఒక డిమాండ్ గా రావడం పరిష్కారం కాకుండా నలుగుతున్నది. ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగుల ఎన్నికల విధులను ఆన్డ్యూటీగా పరిగణించాలని ఎన్నికల డ్యూటీ పడిన సిబ్బంది తో పాటు తోటి సిబ్బంది ఎక్కువగా మినిస్ట్రియాల్ స్టాఫ్ అనగా క్లరికల్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఈసారి ఈఅంశం ఆన్ డ్యూటీగా పరిగణించాలనేది మంచిర్యాల జిల్లా కలెక్టర్ వద్దకు కూడా వెళ్ళింది. పంచాయతి ఎన్నికలు డిసెంబర్ (10%-11), (13-14), (16-%17) మూడు దఫాలలో జరిగిన ఎన్నికల్లో సింగరేణి ఉద్యోగులు ఒక రోజు ట్రైనింగ్, రెండు రోజుల ఎన్నికల విధులు నిర్వర్తించడం రాజ్యాంగపరమైన బాధ్యతగా ఎన్నికల విధులు ప్రాముఖ్యమైనవే అయినప్పటికీ, ఈ విధులను యాజమాన్యం “స్పెషల్ ఎలక్షన్ లీవ్ -కోడ్ 8021” గా పరిగణించడం వల్ల తాము ఆర్థికంగా, ప్రమోషన్ పరంగా నష్టపోతున్నట్లు ఉద్యోగులు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలు (2023), పార్లమెంట్ ఎన్నికలు (2024) సమయంలో కూడా ఇలాంటి సమస్యలు ఎదురయ్యా యున్నారు .ఉద్యోగులకు జరిగిన కష్ట ,నష్టాలను తెలిపారు. ఆనువల్ మస్టర్ నష్టం విధులు ఫిజికల్ అటెండెన్స్గా పరిగణించబడలేదు,ప్లే డే అల్లోవన్స్ నష్టం ఆదివారాల్లో పనిచేసినా అలవెన్స్ రాలేదు, ఎర్నేడ్ లీవుల లెక్కింపులో నష్టం ఎన్నికల విధులు ఈ.ఎల్ లెక్కల్లో చేరలేదు. ప్రాఫిట్ షేర్ ఇన్సెంటివ్ నష్టం ఈ కాలం లెక్కలోకి తీసుకోలేదు. కెరీర్ ప్రోగ్రేషన్ నష్టం %-% మస్టర్ లెక్కలు తగ్గిపోవడం వల్ల అంతర్గత పరీక్షల్లో ఇంటర్నల్ అభ్యర్థులకు మార్కులు కోల్పోయి, ప్రమోషన్ అవకాశాలు జూనియర్లకు వెళ్లిపోయాయని తెలిపారు .ఈ అన్యాయాలు పునరావృతం కాకుండా ఉండేందుకు క్రింది చర్యలు తీసుకోవాలని తాము యాజమాన్యాన్ని, కార్మిక సంఘాలను కోరామన్నారు. ఎన్నికల విధులను ఆన్ డ్యూటీ గా పరిగణించాలని, స్పెషల్ ఎలక్షన్ లీవ్ (8021) బదులుగా ఓ.డి గా లెక్కిస్తే ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు ఇన్సెంటివ్లు, అటెండెన్స్, అంతర్గత పరీక్షల మార్కులు సురక్షిత మవుతాయన్నారు టి.ఎ,డి.ఎ. చెల్లింపులు తక్షణం చేయాలని, ఉద్యోగులు ట్రైనింగ్ సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు స్వంత ఖర్చులతో వెళ్లి విధులు నిర్వర్తించారు. నియమాల ప్రకారం, ఎన్నికల విధుల కోసం పెట్టే టి.ఎ,డి.ఎ.ను డ్యూటీ ముగిసిన 24 గంటల్లో చెల్లించాలని, మూడవ రోజు (తర్వాతి రోజు) ఓ.డి /రెస్ట్ డే ఇవ్వాలన్నారు. ఎన్నికల విధుల అనంతరం ఉద్యోగులు రాత్రి చాలా ఆలస్యంగా తిరిగి వస్తున్నారని, అలసట, ఒత్తిడి నుంచి కోలుకోవడానికి పోస్ట్-డ్యూటీ విశ్రాంతి అవసరమని, ఒకే ఉద్యోగులను వరుసగా ఎన్నికల విధులకు పంపడం మానుకుని రోటేషన్ పద్ధతి అమలు చేయాలన్నారు.. ట్రైనింగ్, ఎన్నికల విధులను ఆన్ డ్యూటీగా పరిగణించాలని, ఉద్యోగులకు తక్షణ టి.ఎ,డి.ఎ. చెల్లించాలని, రోటేషన్ విధానం అమలు చేసి ఉద్యోగులపై అనవసర భారం తగ్గించాలని కోరారు. ఎన్నికల డ్యూటీ లు పడుతున్న సింగరేణి ఉద్యోగులకు ఆన్ డ్యూటీ గా పరిగణించడానికి యాజమాన్యం అంగీకారం తెలపడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు .





## బాబాపూర్ కొత్త సర్పంచ్ సత్రవేణి రాజన్నకు శ్యామ్ నాయక్ ఘన సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 27 ప్రజా జ్యోతి:** బాబాపూర్ గ్రామంలో కొత్త సర్పంచ్గా ఎన్నికైన సత్రవేణి రాజన్నను కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ఘనంగా సన్మానించారు. సర్పంచ్గా ఎన్నికైన తర్వాత మొదటిసారి శ్యామ్ నాయక్ను కలిసిన రాజన్నకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన శాలువా కప్పి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గద్దల సత్యనారాయణతో పాటు గ్రామ స్థాయి, నియోజకవర్గ స్థాయి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ సత్రవేణి రాజన్న తన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, “గ్రామ అభివృద్ధికి అన్ని ప్రయత్నాలు చేస్తూ ప్రజల నమ్మకానికి తగ్గ విధంగా పని చేస్తాను” అని తెలిపారు. అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, సత్రవేణి రాజన్న నాయకత్వంలో బాబాపూర్ గ్రామ అభివృద్ధికి కొత్త దిశా నిర్దేశం వస్తుందని, గ్రామస్తుల సమస్యల పరిష్కారంలో సత్రవేణి రాజన్న ప్రధానంగా పనిచేయగలడని అన్నారు. క్రింద రాష్ట్ర, నియోజకవర్గ స్థాయి ఇతర నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొని, కొత్త సర్పంచ్తో కలిసి గ్రామాభివృద్ధి పై చర్చలు జరిపారు వారు పేర్కొన్నారు ఈ సన్మానం కార్యక్రమం గ్రామ పట్ల ప్రజా అంచనాలు, పార్టీ పరస్పర సహకారం, మరియు స్థానిక రాజకీయ ఉత్సాహాన్ని ప్రతిబింబించింది వారు పేర్కొన్నారు

## ఆర్. కృష్ణయ్య, ప్రణయ్ కుమార్ విద్యారంగ యాత్రకు కరపత్రాలు విడుదల

**ఆసిఫాబాద్, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగనున్న విద్యారంగ సమస్యల అధ్యయన యాత్రకు సంబంధించి కరపత్రాలను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య బీసీ యువజన సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, విద్యా రంగ సమస్యలు మరియు నిరుద్యోగ సమస్యలపై పోరాటం ప్రస్తుత పరిస్థితిలో అత్యంత అవసరం అని పేర్కొన్నారు. అలాగే, బీసీ ఉద్యమంలో సక్రియంగా పాల్గొని, వివిధ సామాజిక సమస్యల పరిష్కారంలో సేవ కార్యక్రమాలలో నిమగ్నమైన బీసీ యువజన సంఘం నాయకులను ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్యను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు, జిల్లా స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

